విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :115 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ

విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన అరబ్ దేశాలు

భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు

డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం

## బ్రిక్స్ కూటమి ఏ దేశానికి

# వ్యతిరేకం కాదు



- దిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- అతిథులు అందరికీ స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది
- స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రధాన్యతలు
- వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం

## డీఎస్సీ నియామకాల్లో

# అర్హతకు పెద్దపీట



- డీఎస్సీపై ఫేక్ ప్రచారం
- పెద్ద అప్పలరాజు ఉద్యోగంపై లోకేశ్ క్లారిటీ
- నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన బాక్సర్ పెద్ద అప్పలరాజుకు డీఎస్సీలో టీచర్ ఉద్యోగం లభించడాన్ని వక్రీకరిస్తూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది

**అమరావతి**

మెగా డీఎస్సీ-2025 నియామకంపై వైఎస్సార్సీపీ బురద జల్లుతూనే ఉంది. అయితే ఈ రిక్రూట్‌మెంట్?లో అవకతవకలు జరిగాయని అర్హత లేనివారికి ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపణలు గుప్పిస్తోంది. దీనిపై ఇటు అధికారులు, అటు సర్కార్ కౌంటర్ ఇస్తూనే ఉంది. ఈ క్రమంలోనే డీఎస్సీ నియామకాల్లో కూటమి ప్రభుత్వం అర్హతకు పెద్దపీట వేసిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కానీ వైఎస్సార్సీపీ మాత్రం ఫేక్ ప్రచారంతో క్రీడాకారులను అవమానిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ బాక్సర్ పెద్ద అప్పలరాజుకు డీఎస్సీలో టీచర్ ఉద్యోగం లభించడాన్ని వక్రీకరిస్తూ గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని లోకేశ్ మండిపడ్డారు.

వివరాలు 2లో..




## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

- మోదీ సర్కార్‌కు కాంగ్రెస్ కీలక సూచనలు
- గ్లోబల్ సౌత్‌లో భారత్‌పై నమ్మకం పెంచాలన్న కాంగ్రెస్ ఇరాన్ విషయంలో ఉన్న అనుమానాలకు సమాధానం ఇవ్వాలన్న హస్తం పార్టీ
- సమ్మిట్ వివరాలపై మోదీ ప్రెస్‌మీట్ పెట్టాలని డిమాండ్
- ఇరాన్ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిందే!
- యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి

## సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో

# గేం ఛేంజర్

- ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం
- ప్రపంచానికి కోవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారత దేశానిది, ప్రధాని నరేంద్ర మోదీది
- ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించే చర్చ
- విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలు
- కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా తగ్గనున్న ఖర్చు



**అమరావతి**

రాష్ట్రంలో అత్యవసర వైద్యానికి మరింత బలం చేకూర్చేలా నేటి నుంచి క్రిటికల్ కేర్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు, 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిచారు. అంతకుముందు ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విజయవాడ పాత ఆసుపత్రి వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్‌ను

వివరాలు 2లో..

## వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో

# ఆరోగ్య వ్యవస్థ బలోపేతం



- విజయవాడలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటించారు
- విజయవాడలో క్రిటికల్ కేర్ యూనిట్లు ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా
- చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది
- అమరావతి క్వాంటం బయో వ్యాలీ అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని హామీ
- క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేయాలన్న సీఎం ఆలోచన బాగుంది

**అమరావతి**

వైద్య ఆరోగ్య రంగంలో ఆంధ్రప్రదేశ్ మంచి ప్రగతి సాధిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా కొనియాడారు. విజయవాడ అంబేడ్కర్ కళావేదిక నుంచి రాష్ట్రంలో క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను సీఎంతో కలిసి నడ్డా ప్రారంభించారు. అనంతరం కేంద్రమంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సంజీవని అమలుపై ఆలోచిస్తున్నట్లు తెలిపారు. అమరావతి క్వాంటం బయో వ్యాలీ అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేయాలన్న సీఎం ఆలోచన బాగుందని కితాబిచ్చారు. ఉమ్మడి, విభజిత ఏపీ అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర మరువలేమని

వివరాలు 2లో..



## ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే

- ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి
- భారత ఎన్నికల ప్రక్రియపై సీఈసీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారు
- యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపు
- 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత

## వినాయక చవితికి కిటకిటలాడుతున్న మార్కెట్లు

- వినాయక చవితికి మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి
- మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనిత సమీక్ష నిర్వహించి అధికారులకు సూచనలు
- వినాయక చవితకి కిటకిటలాడుతున్న మార్కెట్లు
- గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- అనుమతుల కోసం అమలు చేస్తున్న సింగిల్ విండో విధానంపై ఉత్సవ కమిటీలు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి



# సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో గేం ఛేంజర్

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రి ప్రారంభించారు. 9 సీసీ బ్లాకులు, 12 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు నుంచి ప్రారంభించబోతున్న సంజీవని ప్రాజెక్టు ప్రజారోగ్యంలో గేం ఛేంజర్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రిడిక్టివ్-ప్రివెంటివ్-క్యూరేటివ్-కాస్ట్ ఎఫెక్టివ్‌తోపాటు సంజీవని ప్రాజెక్టు తీసుకొచ్చామని. జనవరి-1 నుంచి ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా నాయకత్వంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యం మరింత మెరుగవుతుందనే నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలో వైద్యారోగ్యానికి నిధులు కేటాయించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డాకు ధన్యవాదాలు తెలిపారు. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే సాధ్యమైందని చెప్పారు. గత 12 ఏళ్లుగా వైద్య రంగంలో కేంద్రం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు.

ప్రపంచానికి కోవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారత దేశానిది, ప్రధాని నరేంద్ర మోదీది అని అన్నారు. 51 వేల మెడికల్ సీట్ల నుంచి రెండింతల కంటే ఎక్కువగా మెడికల్ సీట్లు పెంచారని చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్?ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు మందులు ఇస్తున్నారని, అభా కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వివరించారు. అమరావతి గురించి లడ్డాఖ్?లో చర్చించుకుంటున్నారని- ఇటీవల ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోందని అన్నారు. అమరావతికి అన్ని చోట్లా అన్ని ప్రాంతాల్లో గుర్తింపు వచ్చిందని చెప్పారు.

**ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించే చర్చ**

భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లినా అమరావతి గురించి చర్చించుకునే రోజు వస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫస్ట్ క్వాంటం కంప్యూటర్ అమరావతిలోనే ప్రారంభం కానుందని అన్నారు. అమరావతి క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని, అమరావతి క్వాంటం బయో వ్యాలీకి జాతీయ గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని అన్నారు. ఏఐ ప్రొఫెషనల్స్?ను సిద్ధం చేస్తున్నామని యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా ఉందని, మెడ్ టెక్ పార్క్ ద్వారా మెడికల్ ఎక్విప్మెంట్ ను ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. వంటగది ఫార్మసీగా ఆహారమే ఔషధంగా భావించాలని దానికి అనుగుణంగా ఆహార అలవాట్లు మార్చుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

ఈ సంప్రదాయ పద్దతులను పాటిస్తూనే టెక్నాలజీని అందిపుచ్చుకుంటే వైద్యారోగ్య రంగంలో మెరుగైన సేవలు అందించగలమని చంద్రబాబు అన్నారు. వైద్యారోగ్య రంగంలోనే కాదు, టెక్నాలజీని అందిపుచ్చుకుంటే వచ్చే 10 ఏళ్లల్లో అద్భుతమైన ప్రగతిని సాధించగలమని అన్నారు. వైద్యారోగ్యంతోపాటు వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కేంద్ర సహకారం రాష్ట్ర సంకల్పం ప్రజల భాగస్వామ్యంతో ఏపీ నెంబర్-1 స్థానంలో నిలుస్తుందన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలి కలిసి రావాలని కోరారు. యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటివి తప్పనిసరిగా ఆచరించాలని- యోగాభ్యాసంతో ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయని చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ-వెల్తీ-హ్యాపీ ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని- ఇందుకు వైద్య విద్యార్థులు, ప్రజలు కలిసిరావాలని చంద్రబాబు కోరారు.

**పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా తగ్గనున్న ఖర్చు**

"500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుంది. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం. సంజీవని ప్రాజెక్టు గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం. అర్హులైన వారికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

"కేంద్ర సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలుస్తుంది. ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుంది. ప్రజలు తమ జీవనశైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. వ్యాధుల నివారణకు సేంద్రీయ వ్యవసాయం విధానమే అత్యుత్తమ మార్గం. ప్రతి ఒక్కరు ఆర్గానిక్ ఆహారంతో పాటు యోగా, వ్యాయామం చేయాలి. ప్రాణాయామం ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలి. ఎంత ఒత్తిడి ఉన్నా రోజులో కేవలం 10 నిమిషాలు ప్రాణాయామం చేయాలి. ప్రాణాయామం, ధ్యానం చేస్తే ఎనర్జీ లెవెల్స్ అద్భుతంగా ఉంటాయి. 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ' లక్ష్య సాధనలో వైద్య విద్యార్థులు ప్రధాన సారథులుగా నిలవాలి."

అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స : అయితే కొత్తగా అందుబాటులోకి వచ్చిన క్రిటికల్ కేర్ బ్లాకుల్లో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపాయాలతో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి కీలక విభాగాల సేవలు అందుతాయి. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స అందించేందుకు ఇవి కీలకంగా మారుతాయి. కేంద్రం మంజూరు చేసిన 26 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీల్లో ఇప్పటికే 14 పనిచేస్తున్నాయి. తాజాగా మిగిలిన ల్యాబరేటరీలు కూడా అందుబాటులోకి వచ్చాయి. దీంతో మైక్రోబయాలజీ, హీమటాలజీ వంటి కీలక పరీక్షలు జిల్లా స్థాయిలోనే నిర్వహించే అవకాశం ఏర్పడుతుంది. జిల్లా స్థాయిలోనే వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఐపీహెచ్ ల్యాబరేటరీలు దోహదపడనున్నాయి. ముఖ్యంగా వివిధ రకాల వ్యాధుల నిర్ధారణలో అవసరమైన పరీక్షలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు వేగంగా వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది. వైద్య మౌలిక వసతులను క్రమంగా విస్తరిస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవల సామర్థ్యాన్ని పెంచే దిశగా ఈ ప్రాజెక్టులు కీలక అడుగుగా నిలవనున్నాయి.

# పాదయాత్రే.. సర్వరోగనివారిణి....

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల క్యాడర్‌తో, నేతలతో మాట్లాడేటప్పుడు కళ్లు మూసుకుందాం.. కాలం గడిచిపోతుంది అనే ఊతపదాన్ని పదే పదే వాడుతుండటం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిత్యం క్షేత్రస్థాయిలో ఎండగట్టడం, ప్రజల్లో ఉండి నిరసనలు చేయడం కంటే.. ఐదేళ్ల కాలాన్ని దాటవేయడమే ప్రధాన వ్యూహంగా ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తోంది. మరో ఏడాది ఓపిక పడితే కళ్లు మూసుకునేలోపు పాదయాత్ర సమయం వచ్చేస్తుందని, ఆ ఒక్క పాదయాత్ర చేస్తే చాలు మళ్లీ ఓటర్లు బ్రహ్మరథం పడతారని క్యాడర్‌కు నూరిపోస్తున్నారు. అయితే, వైసీపీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్రమైన రాజకీయ, సంస్థాగత సమస్యలకు పాదయాత్ర అనేది సర్వరోగ నివారిణి అని జగన్ నమ్మడం ఎంతవరకు సమంజసం?ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో పాదయాత్రలకు ఒక ప్రత్యేకమైన గ్లామర్, ఆకర్షణ ఉండేవి. వైఎస్ రాజశేఖర రెడ్డి, చంద్రబాబు నాయుడు, ఆ తర్వాత వైఎస్ జగన్ చేసిన పాదయాత్రలు వారిని అధికార పీఠం ఎక్కించాయన్నది పచ్చి నిజం. కానీ, ఒకే రాజకీయ వ్యూహం ప్రతిసారీ పలికిస్తుందనుకోవడం పొరపాటే. 2019 నాటికి ఉన్న పరిస్థితులు, సోషల్ మీడియా ప్రభావం, ఓటర్ల మానసిక స్థితి వేరు.. నేటి పరిస్థితులు వేరు. ఒకప్పుడు పర్యటనల ద్వారా ప్రజలను కలవడం కొత్తగా ఉండేది, కానీ ఇప్పుడు డిజిటల్ యుగంలో నాయకుడి ప్రవర్తన, ప్రతిస్పందనలు ప్రతిరోజూ ప్రజల వద్దకే చేరుతున్నాయి. కేవలం ఎన్నికల ముందు ఐదు వేల కిలోమీటర్లు నడిచేస్తే అధికార పీఠం దక్కేంత అమాయకంగా నేటి ఓటర్లు లేరు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడటం, క్షేత్రస్థాయిలో కేడర్‌ను ముందుకు నడిపించడం ప్రధాన బాధ్యత. కానీ, "కళ్లు మూసుకుంటే ఐదేళ్లు గడిచిపోతాయి అనే ధోరణి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యకర్తలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు, కేసులు, స్థానిక వివాదాల్లో తమకు అండగా నిలబడే నాయకత్వం కరువైందనే భావన వైసీపీ శ్రేణుల్లో ఉద్భవిస్తోంది. ప్రజా పోరాటాలు చేయకుండా,



కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై ఎన్నికల ముందు వస్తా అని చెప్పడం వల్ల పార్టీ క్షేత్రస్థాయి పునాదులు మరింత బలహీనపడే ప్రమాదం ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి.నేటి ఓటర్లు, ముఖ్యంగా జెన్ జీ, తటస్థ ఓటర్లు ఒక నాయకుడు నిరంతరం ఎలా స్పందిస్తున్నాడు, అసెంబ్లీకి వెళ్తున్నారా లేదా, ప్రజా సమస్యలపై ఎలాంటి ప్రతిపాదనలు ఇస్తున్నారనేది గమనిస్తున్నారు. 2019లో ఇచ్చిన హామీలు, ఆ తర్వాత ఐదేళ్ల పాలనను అనుభవించిన ప్రజలు, ఇప్పుడు కేవలం ఓదార్పులు లేదా సుదీర్ఘ నడకలకే ఓటేస్తారని భావించడం రాజకీయ అపరిపక్వత కిందకే వస్తుంది. పాదయాత్రలకు ఉన్న వాల్యూ కాలక్రమేణా తగ్గిపోయింది. పవన్ కల్యాణ్ చేసిన వారాహి యాత్ర లేదా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలు సైతం సాంప్రదాయ పాదయాత్రల రూపురేఖలను మార్చేశాయి. ఈ నేపథ్యంలో జగన్ పాత తరహా పాదయాత్రనే మళ్లీ నమ్ముకోవడం పెద్ద రిస్క్.వైసీపీ ఎదుర్కొంటున్న అసలు సమస్య పాదయాత్ర లేకపోవడం కాదు. ప్రతి చిన్న విషయానికీ అధినేతపైనే ఆధారపడే సంస్కృతి ఉంది. ఇలాంటి సమయంలో కళ్లు మూసుకుందాం అనే మంత్రం జపిస్తే.. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికికే ప్రమాదం వస్తుంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న పార్టీకి, నిరంతర ప్రజా ఉద్యమాలే ఊపిరి పోస్తాయి తప్ప, రాబోయే పాదయాత్ర కోసం చేసే నిరీక్షణ కాదు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ను ఒక మాయాజాలంగా భావిస్తున్నారు. కానీ రాజకీయాల్లో కాలం దానంతట అదే మాయలు చేయదు. ప్రజా సమస్యలపై పోరాడకుండా, కేవలం కళ్లు మూసుకుని కాలం గడిపేస్తే మళ్లీ జనం ఓటేస్తారనుకోవడం రాజకీయ భ్రమ మాత్రమే. 2029 నాటికి రాజకీయ సమీకరణాలు, జనాభా మార్పులు, ఓటర్ల ప్రాధాన్యతలు ఎలా ఉంటాయో అంచనా వేయకుండా, ఒకే సెంటిమెంట్‌ను పదే పదే నమ్ముకుంటే అది వైసీపీకే పెద్ద దెబ్బగా మారే అవకాశం ఉందనేది రాజకీయ విశ్లేషకుల స్పష్టమైన అభిప్రాయం

# చిన్న శీను ఓపెనర్ మాత్రమే!

**విజయనగరం :** ఉత్తరాంధ్ర రాజకీయాల్లో వైఎస్‌ఆర్‌సీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. దీనికి క్షేత్రస్థాయి పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో దశాబ్దాల పాటు రాజకీయాన్ని శాసించిన ఉద్దండులైన సీనియర్ నేతలు సైతం ఇప్పుడు వైసీపీ జెండా మోసేందుకు వెనుకంజ వేస్తున్నారు. గత ఎన్నికల్లో అధికార దర్పం, అపరిమితమైన ఆర్థిక బలం, పటిష్టమైన యంత్రాంగం ఉండి కూడా దాదాపుగా ప్రతి నియోజకవర్గంలో 50 వేల ఓట్లకు పైగా భారీ వ్యత్యాసంతో ఓడిపోవడం సదరు నేతల ఆత్మవిశ్వాసాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. ఆ ఘోర పరాభవం తర్వాతే అనేకమంది సీనియర్లు సైలెంట్ అయిపోగా, మరికొందరు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు.ఉత్తరాంధ్ర సామాజిక సమీకరణాలను, ప్రజల ఆలోచనా ధోరణిని నిశితంగా పరిశీలిస్తే.. వైఎస్‌ఆర్‌సీపీ మళ్లీ పూర్వవైభవాన్ని పుంజుకోవడం దాదాపు అసాధ్యమనే భావన రాజకీయ వర్గాల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో తమ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పరిస్థితిని ముందే అంచనా వేసిన



సీనియర్ నాయకులు ఒక వ్యూహాత్మక నిర్ణయానికి వచ్చారు. తాము ప్రత్యక్ష రాజకీయాల నుంచి గౌరవప్రదంగా రిటైర్మెంట్ ప్రకటించడం లేదా క్రియాశీల పాత్ర నుంచి తప్పుకోవడం ఒక మార్గమైతే.. తమ వారసులను, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని కూటమి పార్టీలైన టీడీపీ లేదా జనసేనలోకి పంపించడం మరో ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు.ముఖ్యంగా విజయనగరం, విశాఖ జిల్లాల్లో బారీ స్థాయిలో సాగుతున్న ఈ వలసలు కేవలం ఆరంభం మాత్రమే. స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రాదేశిక, పురపాలక వర్గాల్లో ఉనికి కాపాడుకోవడానికి స్థానిక నేతలు డిఫెన్స్‌లో పడ్డారు. వైసీపీ గుర్తుపై పోటీ చేస్తే గెలుపు అవకాశాలు శూన్యమని భావిస్తున్న వీరు, కూటమిలోని ఏ పార్టీ తలుపు తడితే ఆ పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు. అధికారంలో ఉన్న కూటమి మద్దతు లేకుండా క్షేత్రస్థాయిలో రాజకీయాలు చేయడం సాధ్యం కాదనే స్పష్టత రావడంతో, క్యాడర్ మొత్తం ఒక్కొక్కటిగా ఖాళీ అవుతోంది.పార్టీ కేంద్రీకృత నాయకత్వ శైలి, ఎన్నికల ఫలితాల తర్వాత కనీస దిశానిర్దేశం లేకపోవడం కూడా ఈ సీనియర్ల నిష్క్రమణకు వేగవంతం చేస్తోంది. ఏ రాజకీయ పార్టీకైనా క్షేత్రస్థాయి నాయకులే ఆయువుపట్టు. కానీ ఉత్తరాంధ్ర వ్యాప్తంగా అగ్రనేతల నుంచి క్షేత్రస్థాయి ప్రసిద్ధ ముఖాల వరకు అందరూ జెండా ఎత్తేస్తుండటంతో వైసీపీ పూర్తిగా దెబ్బతింది. రాబోయే స్థానిక పోరు ముగిసేనాటికి ఉత్తరాంధ్రలో వైఎస్‌ఆర్‌సీపీ బోర్డు తిప్పేయడం లేదా నామమాత్రపు స్థానానికి పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

## వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నడ్డా చెప్పారు. ఏపీలో రూ.1,271 కోట్లతో 24 క్రిటికల్ బ్లాకులు, 25 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు, 45 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నిర్మించబోతున్నామని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

గత దశాబ్ద కాలంగా దేశంలో ఎన్నో ఆరోగ్య విధానాలు తీసుకొచ్చామని కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారు. ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు గర్విస్తున్నానన్నారు. ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనలో ఇదో ముందడుగు చేశారన్నారు. ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. కొవిడ్ తర్వాత ఆరోగ్య వ్యవస్థలను పటిష్టం చేయడంపై మోదీ దృష్టి సారించారన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయబోతున్నామన్నారు. వంటగదే ఫార్మసీ, ఆహారమే ఔషధమని చంద్రబాబు తరచూ చెబుతారని, అది అక్షరాలా నిజమని జేపీ నడ్డా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

**మిషన్ ఇంద్రధనుస్సులో ఏపీ అగ్రస్థానంలో**

అలాగే వ్యాధి వచ్చాక నయం చేయడం కాకుండా, 2017 జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం ప్రివెంటివ్, ప్రమోటివ్ వంటి వైద్య విధానాలకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. యు-విన్ టెక్నాలజీ ద్వారా పిల్లలకు పుట్టినప్పటి నుంచి 16 ఏళ్ల వయసు వచ్చే వరకూ 27 డోసుల వ్యాక్సినేషన్‌ను డిజిటల్‌గా పర్యవేక్షిస్తున్నారు. మిషన్ ఇంద్రధనుస్సులో ఏపీ అగ్రగామిగా నిలిచిందని, ఇందుకు కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు. 30 ఏళు దాటిన ప్రతి ఒక్కరికీ హైపర్‌టెన్షన్, డయాబెటిస్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల కోసం పెద్దఎత్తున స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు. దేశంలో వైద్యం కోసం ప్రజలు తమ సొంత జేబు నుంచి వెచ్చించే ఖర్చు 2014-15 నాటికి 62% ఉండగా, అది ఇప్పుడు 43.4 శాతానికి పడిపోయిందని అన్నారు. కేవలం 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 23 ఎయిమ్స్ సంస్థలు రాగా, మంగళగిరి ఎయిమ్స్ 960 పడకలతో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తోంది. సిద్ధార్థ, అనంతపురం వైద్య కళాశాలల్లో సూపర్ స్పెషాలిటీ బ్లాకుల కోసం రూ.300 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.

## డీఎస్సీ నియామకాల్లో ప్రభుత్వం అర్హతకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

ఆయన సెమీఫైనల్ పోరాటానికి సంబంధించిన వీడియోలు ఇప్పటికీ దూరదర్శన్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రం గర్వించే క్రీడాకారుడిని అవమానించే ప్రచారాన్ని జగన్ ఇప్పటికైనా ఆపాలని హితవు పలికారు. అసలు వాస్తవాన్ని ప్రజలకు తెలియజేసేలా పెద్ద అప్పలరాజుపై ఫేక్ ప్రచారం అసలు వాస్తవం పేరుతో లోకేశ్ ఎక్స్ వేదికగా వీడియోను రిలీజ్ చేశారు.

మరోవైపు మంత్రి నారా లోకేశ్‌ను విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని మంత్రి వాసంశెట్టి సుభాశ్? విమర్శించారు. 7వ తరగతి కూడా పాస్ కాని నానికి విద్యారంగం, డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వచ్చే దమ్ము వైఎస్సార్సీపీ నేతలకు లేదని ఆక్షేపించారు. 11 సీట్లకు ఘోరంగా పడిపోయినా జగన్?కు ఇంకా బుద్ధి రాలేదని, కొడాలి నాని లాంటి నేతల వల్లే ఆ పార్టీ ఘోర పరాజయం పాలైందని పేర్కొన్నారు.

## వినాయక చవితికి కిటకిటలాడుతున్న మార్కెట్లు



వినాయక చవితి అంటేనే పెద్ద పండుగ. నెల రోజుల ముందు నుంచే సందడి నెలకొంటుంది. ఈ నెల 14న జరగబోయే ఈ పర్వదినం కోసం విభిన్న రకాల వినాయక విగ్రహాలు రూపుదిద్దుకుంటున్నాయి.

పందిళ్లు, వీధులు, బహుళ అంతస్తు భవనాల్లోనూ ఉత్సవాల సన్నాహాలు జోరందుకున్నాయి.

పర్యావరణహితం కోసం మట్టి విఘ్నేశ్వరుడ్నే పూజించాలన్న ఆసక్తి ప్రజల్లో పెరుగుతోంది. గణేశ్ ఉత్సవాలపై మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనిత సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**కొనుగోలుదారులతో కిటకిట**

వినాయక చవితి సందర్భంగా మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. చవితి వేడుకలకు ఒకరోజే సమయం ఉండడంతో మార్కెట్లకు పెద్ద సంఖ్యలో జనం తరలిరావడం వల్ల సందడి వాతావరణం నెలకొంది. గతంతో పోలిస్తే పూజా సామగ్రి ధరలు మరింత పెరిగాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. అలాగే గణేశుని మట్టి బొమ్మలు సైజును బట్టి రూ.30 నుంచి రూ.200 మధ్య ధరల్లో అమ్ముతున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు.

**కొనుగోళ్లు పెరగడంతో**

వినాయక విగ్రహాలు, పూజా సామగ్రి, మోదకాలు, పండ్లు, పువ్వుల అమ్మకాలు పెరగడంతో చిన్న, మధ్య తరహా వ్యాపారుల్లో ఆశావాదం నిండింది. గత సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలు మెరుగ్గా ఉన్నాయి. "వినాయకుడు వచ్చి మా వ్యాపారాలకు కూడా శుభం కలిగిస్తాడని నమ్మకంగా ఉన్నాం" అని వ్యాపారులు ఆనందంగా చెబుతున్నారు. పండుగ సమయంలో కొనుగోళ్లు పెరగడంతో మార్కెట్లలో సందడి నెలకొంది.

**ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్**

గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత ఆదేశించారు. రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి, గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాలు, ఊరేగింపులకు అనుమతులపై సుదీర్ఘంగా చర్చించారు. అనుమతుల కోసం అమలు చేస్తున్న సింగిల్ విండో విధానంపై ఉత్సవ కమిటీలు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండపాలు, ఊరేగింపుల విషయంలో నిబంధనలను ప్రజలకు వివరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిన్న సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన శాంతి భద్రతల సమీక్షలోని అంశాలపై కూడా ఎస్పీలతో చర్చించిన అనిత శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.

**అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు**

వినాయక చవితి సందర్భంగా ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. పండుగ రద్దీ దృష్ట్యా ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అధిక ఛార్జీల వసూళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులను దోపిడీ చేస్తే సహించేది లేదని స్పష్టం చేసిన మంత్రి, వాహనాలు 80 కిలోమీటర్ల వేగం దాటకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘించే బస్సులను సీజ్ చేయాలని ఆదేశించారు. అధిక ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై ప్రయాణికులు వెంటనే ఫిర్యాదు చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.

**ముఖ్యమైన జాగ్రత్తలు**

వినాయక చవితి పండగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ప్రజా భద్రత కోసం కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయి. విసర్జన సమయంలో కృత్రిమ చెరువులు లేదా అధికారులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనే చేయాలని సూచిస్తున్నారు. విద్యుత్ దీపాలు, డెకరేషన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. శబ్ద కాలుష్యం నివారించి, లౌడ్ స్పీకర్లను నిర్ణీత సమయాల్లోనే ఉపయోగించాలి. పిల్లలు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ జాగ్రత్తలు పాటిస్తే పండగ ఆనందంగా, సురక్షితంగా జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# స్థానిక ఎన్నికల్లో వంద శాతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





- కార్యకర్తలకు దిశా నిర్దేశం
- హోం మంత్రి అనిత

**నక్కపల్లి,పెన్ సత్తా,సెప్టెంబర్ 12:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి వందకు వంద శాతం విజయాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. శనివారం నక్కపల్లి మండలంలోని తన నివాసం వద్ద టీడీపీ సమన్వయ కమిటీ, క్లస్టర్, యూనిట్ సభ్యులతో హోం మంత్రి సమావేశమయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో మంత్రి అనిత వివిధ అంశాలపై చర్చించి, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. నాయకులందరూ పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలవాలని, వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజలతో మమేకమై పార్టీకి మరింత బలం చేకూర్చాలని పిలుపునిచ్చారు.

పాయకరావుపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని అనిత తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.నేను, నా కుటుంబం పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ సీనియర్ నాయకులు తమ అనుభవాలను తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గపు నాలుగు మండలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం



- ప్రతి వార్డులో తెదేపా జెండా ఎగరాలి
- పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరం పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం
- పట్టణ 10వ కస్టర్ సమావేశంలో తెదేపా నేతలు

**ధర్మవరం సెప్టెంబర్ 12 (పెన్ సత్తా )**మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి వార్డులో తెదేపా జెండా ఎగరాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనలను అనుసరించి ధర్మవరం పట్టణం పదవ కస్టర్ సమావేశం ఎర్రగుంట సర్కిల్లో గల తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. నూతనంగా పదవ క్లస్టర్ క్రింద వచ్చే వార్డులు అయిన 15,21,22,23,26,27, 29,30,31,32 వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో యువ నాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయఢంకా మోగించాలని,గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేసే ప్రతి వార్డులను తెదేపా జెండా ఎగురవేయాలని, ఏ ఒక్కరూ భేషజాలాల కు వెళ్లకుండా ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.పట్టణ తెదేపా అధ్యక్షుడు పరిసే సుధాకర్ మాట్లాడుతూ,ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఓటర్లకు వివరించి మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.అదే విధంగా క్లస్టర్ కన్వీనర్ పురుషోత్తం గౌడ్ కో కన్వీనర్ మాధవరెడ్డి లు మాట్లాడుతూ,ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై వార్డులో సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని, వార్డులలో కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థిత్వాన్ని పరిటాల శ్రీరామ్ ఎంపిక చేస్తారని, ఎన్డీఏ కూటమిలో ఉన్న దృష్ట్యా కొన్ని చోట్ల నాయకులు కొన్ని వార్డులను త్యాగాలు చేయవలసి ఉంటుందని దయచేసి ప్రతి ఒక్కరూ,పార్టీ అధిష్టానానికి అనుగుణంగా పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పనిచేయాలని సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ప్రజాక్షేత్రంలోనే ఉండాలని ప్రజల అవసరాలను తక్షణమే గుర్తించి పరిష్కరించే విధంగా నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తెదేపా నాయకులు వార్డులలో గల నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలి

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపు

**ధర్మవరం,సెప్టెంబర్ 12 (పెన్ సత్తా )**అవినీతి,అక్రమాలే పరమావధిగా చేసుకుంటూ పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన రాక్షస కూటమి ప్రభుత్వాన్ని తక్షణమే గద్దె దించాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. అందుకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే నాంది కావాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

శనివారం ధర్మవరం పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో పాటు నియోజకవర్గ పరిశీలకుడు నార్పల సత్యనారాయణరెడ్డి, పార్టీకి చెందిన వివిధ కమిటీల నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు మరియు వేలాదిగా కార్యకర్తలు హాజరయ్యారు.

ప్రజాస్వామ్యబద్ధంగా అభ్యర్థుల ఎంపిక కేతిరెడ్డి సమావేశంలో

కేతిరెడ్డి మాట్లాడుతూ,తన రాజకీయ జీవితంలో ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు స్థానిక సంస్థల ఎన్నికలను చూశానని తెలిపారు. ఈసారి నాయకులకు, కార్యకర్తలకు పూర్తి స్వేచ్ఛనిచ్చి,ప్రజలకు నచ్చిన నాయకుడిని తమ అభ్యర్థిగా వాళ్లే ఎంపిక చేసుకుని రావాలని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలంటే కేవలం ఏదో షో చేయడం కాదని,ప్రజలకు మంచి చేసేందుకు అవి ప్రతి ఒక్కరి బాధ్యతను రెట్టింపు చేస్తాయని పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికల్లో విజయ శంఖారావం

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మవరం పట్టణంలోని 48 వార్డులలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని 110 క్లస్టర్లలో నాయకులు నూతన కమిటీ సభ్యులతో సమగ్రంగా సమావేశాలు జరిపి, పట్టింపులకు, భేషజాలకు పోకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించాలని కోరారు.



కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొందని కేతిరెడ్డి దుయ్యబట్టారు. ఒకవైపు సంక్షేమం లేక,మరోవైపు అభివృద్ధి శూన్యమైందని మండిపడ్డారు. ఉన్నదల్లా కేవలం అవినీతి,కూటమి నాయకులు దోచుకోవడం, దాచుకోవడమేనని ధ్వజమెత్తారు. అవినీతి వైఫల్యాలను, అక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ శ్రేణులపై ఉందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ధర్మవరం పట్టణంలో అత్యధిక సంఖ్యలో ఉన్న చేనేత కార్మికులకు చెల్లించాల్సిన'నేతన్న నేస్తం'పథకాన్ని రెండేళ్ల పాటు నిలిపివేసి, ఎన్నికల స్టంట్‌లో భాగంగా ఈ ఏడాది ఏదో తూతూ మంత్రంగా అమలు చేశారని విమర్శించారు. తీరా అర్హులైన చేనేతలకు అందించిన నిధులు అందకుండా "నీకు సగం - నాకు సగం"అంటూ కూటమి కార్యకర్తలు దోచుకుని తింటూ అనర్హులకు కట్టబెట్టారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మూడేళ్ల నేతన్న సేవ నిధులను వెంటనే విడుదల చేసి, అనర్హులకు నిధులు కట్టబెట్టిన కూటమి నాయకులు , బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు.ఆ పనిచేస్తేనే వైఎస్సార్‌సీపీ తరపున స్థానిక సంస్థల్లో పోటీకి నిలబెడతామని, లేకపోతే ప్రభుత్వానికి సవాల్ స్వీకరించే దమ్ముందా అని నిలదీశారు.

నీటి యాజమాన్యంలో తీవ్ర నిర్లక్ష్యం

ఎలినో ప్రభావం వస్తుందని శాస్త్రవేత్తలు ముందస్తుగా హెచ్చరించినప్పటికీ, దార్శనికత లేని పాలకులు కనీసం గత ఏడాది పూర్తిగా మెండుగా వర్షాలు ఉన్నప్పటికీ పీబీఆర్ కుడి కాలువ ద్వారా నీటిని వదలకుండా నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల ఈ ఏడాది నియోజకవర్గంలో భూగర్భ జలాలు అడుగంటి పోయి, నియోజకవర్గం ఎడారిని తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని,కూటమి నాయకుల వేధింపులు మరియు 'రెడ్ బుక్' బెదిరింపులకు రెట్టింపుగా జవాబిస్తామని ఆయన కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,పార్టీ ఇంచార్జ్ లు,పట్టణ మాజీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గూడుపుమ్మ తల్లి ఆలయంలో అలరించిన కోలాటం


భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయం





**నక్కపల్లి,పెన్ సత్తా సెప్టెంబరు 12 :** మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి ఆలయంలో భాద్రపద మాసం తొలిరోజైన శనివారం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయంలో వున్న అమ్మవారిని ఇతర దేవతామూర్తులు, ఉపాలయాలను భక్తులు దర్శించుకున్నారు. నాతవరం మండలం తాండవ, మాధవనగరం, చమ్మచింత ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు ఆలయానికి వచ్చారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. చమ్మచింతకు చెందిన శ్రేయోభిలాషి సంస్థ అధ్యక్షుడు పి. నానాజీ ఆధ్వర్యంలో చిన్నారుల కోలాట ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. మహిళలు కూడా ఎంతో సందడిగా గడిపారు. వాళ్లందరికీ ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. మహిళలందరికీ సౌభాగ్య ప్రసాదంగా పసుపు కొమ్ములు, గాజులు పంపిణీ చేశారు. అనంతరం తాండవ, చిమ్మచింతకు చెందిన భక్తులంతా ఆలయ ధర్మకర్త శ్రీహరిరాజును ఘనంగా సత్కరించారు.

## వెదుళ్లపాలెం వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**నక్కపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 12:** వెదుళ్ల పాలెం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. నక్కపల్లి సిఐ జె.మురళి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం గ్రామ జంక్షన్ సమీపంలోని ఎన్ హెచ్ 16పై జరిగిన రోడ్డు ప్రమాదంలో

నక్కపల్లి మండలం, చందనాడ శివారు గ్రామం తమ్మయ్యపేటకు చెందిన సూరకాసుల గురుమూర్తి, తండ్రి అప్పారావు, 46 సంవత్సరాలు, వెదుళ్లపాలెం లో అద్దెకు నివాసం ఉంటూ బోదిగల్లం ఆర్ అండ్ ఆర్ కాలనీ లో తన ఇంటి నిర్మాణ పనులు ముగించుకుని నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా, అనకాపల్లి నుండి తుని వైపు వెళు న్న ఏపీ 24 టిఏ 6924 నంబరు గల వాహనం డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి గురుమూర్తిని వెనుక నుండి ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో గురుమూర్తికి తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ సంఘటనపై వారి అన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని సి ఐ మురళి తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన కంబాల జోగులు





**నక్కపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 12:** నక్కపల్లి మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణతో కలిసి శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు. చందనాడ శివారు తమ్మయ్య పేట గ్రామానికి చెందిన సూరకాసుల గురుమూర్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చేతికి గాయంతో బాధపడుతున్న వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావును చినదొడ్డిగల్లులో తమ నివాసంలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొత్తూరు గ్రామానికి చెందిన దొరబాబును ఆయన పరామర్శించారు. ఇటీవల అకాల మరణం చెందిన మత్స్యకార గ్రామం రాజయ్యపేటకు చెందిన పేర్ల నల్లారావ్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. చినదొడ్డిగల్లు, రమణయ్యపేటలో జరిగిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కేంద్రంలో నక్కపల్లిలో బాల డాక్టర్ పలివెల శ్రీనివాసరావు తల్లి పెద్దకర్మ, కోన ప్రకాశరావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జోగులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందరావు, జడ్పిటిసి సభ్యురాలు గోసాల కాసులమ్మ, సాది రెడ్డి శ్రీను, తోట సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## లక్ష్మీదేవిపేట బ్రిడ్జికి మోక్షం దిశగా అడుగులు.

- సీఎం రమేష్ ప్రత్యేక చొరవతో కీలక ముందడుగు.
- రూ.90 కోట్ల రైల్వే నిధులు.. రూ.52.77 కోట్లతో టెండర్ జారీ.
- రైల్వే పనులు, అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి టెండర్.. 30 రోజుల్లో కాంట్రాక్టర్ల ఎంపిక.
- అనకాపల్లి నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి ఆరు లేన్లకు డిపిఆర్ సిద్ధం.
- అనకాపల్లి మీడియా సమావేశంలో వెల్లడించిన ఎంపీ సీఎం రమేష్.




**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 12:** పట్టణ ప్రజలు గత 17 ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్ష్మీదేవిపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణానికి మోక్షం దిశగా కీలక ముందడుగు పడిందని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ తెలిపారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ సీఎం రమేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో రైల్వే, జాతీయ రహదారులు, వైద్య మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి చేపడుతున్న పలు కీలక కార్యక్రమాలను ఆయన వివరించారు. 17 ఏళ్ల నిరీక్షణకు తెర... లక్ష్మీదేవిపేట ఆర్ఓబి కు టెండర్.

లక్ష్మీదేవిపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం సుమారు రూ.90 కోట్ల రైల్వే నిధులు కేటాయించినట్లు ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. ఇందులో భూసేకరణ, సివిల్ వర్క్స్ తదితర పనులకు నిధులు వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా రైల్వే పరిధిలో చేపట్టాల్సిన పనులు, అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.52.77 కోట్ల అంచనా వ్యయంతో టెండర్ జారీ చేసినట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రానున్న 30 రోజుల్లో కాంట్రాక్టర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎంపీ వెల్లడించారు. రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని, రైల్వే ఉన్నతాధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని తెలిపారు. లక్ష్మీదేవిపేట ఆర్ఓబి నిర్మాణం పూర్తయితే రైల్వే గేటు వద్ద తరచూ ఏర్పడే ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, అనకాపల్లి పట్టణంలో వాహనాల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని సీఎం రమేష్ పేర్కొన్నారు.

అనకాపల్లి--రాజమహేంద్రవరం జాతీయ రహదారి ఆరు లేన్లకు డి పి ఆర్ సిద్ధం.

అనకాపల్లి నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్లే జాతీయ రహదారిని ప్రస్తుతం ఉన్న నాలుగు లేన్ల నుంచి ఆరు లేన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు డిపిఆర్ సిద్ధ మైనట్లు ఎంపీ తెలిపారు. అనకాపల్లి ప్రాంతంలో పెరుగుతున్న వాహన రద్దీ, పారిశ్రామిక అభివృద్ధి, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అలైన్ మెంట్, ఇతర సాంకేతిక అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ అవసర మైన సూచనలు చేస్తున్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో రైల్వే, జాతీయ రహదారులు, వైద్య మౌలిక వసతులను సమాంతరంగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా, వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎంపీ సీఎం రమేష్ స్పష్టం చేశారు.

## ముగిసిన హరికథా కాలక్షేపం.



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 12:**గౌరీ పంచాయతన దేవాలయంలో ఆలయ మండపంలో శ్రావణమాసం అన్ని రోజుల పాటు మచిలీపట్నం వాస్తవ్యురాలు హరికథ భాస్కర, హరికథ విభూషణ్, మడమల రాంబాబు భాగవతారిణి చే శ్రీమత్ మహాభారతం అనే అంశం పై నెల రోజులు హరికథ జరిగింది. శుక్రవారం రాత్రితో ముగిసిన హరికథ కాలక్షేపం. ఆలయ కమిటీ సభ్యులు, మడమల రాంబాబును, తబలా, వీణ ఆర్టిస్టులను ఆలయ పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామసత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, మళ్ల సూర్య ప్రకాష్ రావు, పాలకవర్గ సభ్యులు.

## ధర్మవరం వినాయక చవితి ఉత్సవాలపై కమిటీ సభ్యులకు పోలీసుల అవగాహన సమావేశం

- ఎన్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వినాయక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన ధర్మవరం టూటౌన్ సీఐ జయ నాయక్
- వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి: సీఐ జయ నాయక్
- వినాయక ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి
- మూడు లేదా ఐదో రోజున వినాయక నిమజ్జనం పూర్తి చేయాలి..పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలి




**ధర్మవరం,సెప్టెంబర్ 12 (పెన్ సత్తా )**శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మవరం డీఎస్పీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలపై వినాయక కమిటీ సభ్యులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని ఎన్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి వన్‌టౌన్,టూటౌన్ పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ధర్మవరం టూటౌన్ సీఐ జయ నాయక్ మాట్లాడుతూ, వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

వినాయక మండపాల వద్ద భద్రతా చర్యలు పాటించడంతో పాటు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసుల సూచనలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు.

వినాయక చవితి అనంతరం సాధ్యమైనంత త్వరగా,మూడు లేదా ఐదో రోజున నిమజ్జనం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీసులు తెలిపారు.

# ఎన్టీఆర్ ఆసుపత్రికి మహర్దశ.







- రూ.22.09 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభం.
- రూ.7.50 కోట్ల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు.
- 220 నుంచి 400 కు పైగా పడకలకు విస్తరణకు ప్రతిపాదనలు.
- ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడమే లక్ష్యం ఎంపీ, కొణతాల.

**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 12:** జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటు లోకి తీసుకురావడంలో భాగంగా అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ అందుబాటు లోకి వచ్చింది. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ.22.09 కోట్లతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ సెంటర్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విజయవాడ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.

అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ డాక్టర్ సీఎం రమేష్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్లు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ క్రిటికల్ కేర్ సెంటర్ అందుబాటు లోకి రావడం అనకాపల్లి జిల్లా ప్రజారోగ్య రంగంలో ఒక కీలక ముందడుగు అని అన్నారు. ప్రమాదాలు, గుండె సంబంధిత అత్యవసర పరిస్థితులు, ఇతర క్లిష్టతర వ్యాధులతో బాధపడుతున్న వారికి సకాలంలో అత్యవసర వైద్యం అందించే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రాణాలను కాపాడటంలో అత్యంత కీలక మైన గోల్డెన్ అవర్ లోనే చికిత్స అందించేందుకు ఈ కేంద్రం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను విశాఖపట్నానికి తరలించాల్సిన అవసరం తగ్గడంతోపాటు, పేదలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్యం కోసం విశాఖపట్నం వెళ్లాల్సిన అవసరం లేకుండా అనకాపల్లి జిల్లా ప్రజలకు అవసరమైన అన్ని ప్రధాన వైద్య సేవలు స్థానికంగానే అందేలా జిల్లా ఆసుపత్రిని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని వారు స్పష్టం చేశారు.

క్రిటికల్ కేర్ సెంటర్‌కు అదనంగా రూ.7.50 కోట్ల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వీటితో అత్యవసర వైద్య సేవలకు అవసర మైన మౌలిక వసతులు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు.భవిష్యత్తులో 20 పడకల కిడ్నీ డయాలసిస్ సేవలను విస్తరించడంతో పాటు, ఆసుపత్రిలోని అన్ని విభాగాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పరిశ్రమల సీఎస్ఆర్ నిధుల సహకారంతో జిల్లా ఆసుపత్రిలో ఆరు ఆపరేషన్ థియేటర్లు, పలు ఆధునిక వైద్య పరికరాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గైనకాలజీ విభాగంలో రూ.36 లక్షల విలువైన టైఫా స్కాన్, కంటి వైద్య విభాగంలో రూ.40 లక్షల విలువైన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.డీ-అడిక్షన్ సెంటర్, వెయిటింగ్ హాల్ ఏర్పాట్లు పూర్తయ్యాయని, మూడు మృతదేహాలను భద్రపరిచే సామర్థ్యంతో మార్చురీని ఆధునికీకరించినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో 220 పడకల సామర్థ్యం ఉందని, భవిష్యత్తులో 400 కు పైగా పడకలకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు. దశలవారీగా ఆసుపత్రి భవనాలను ఆధునికీకరించి, రోగులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకర మైన వాతావరణంలో వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో ఎంఆర్ఐ సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు.

అనకాపల్లికి ఈఎస్ఐ వైద్య కళాశాల కోసం కృషి.

అనకాపల్లి పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జిల్లాకు ఈఎస్ఐ వైద్య కళాశాలను తీసుకురావడానికి కృషి చేస్తామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. పరిశ్రమలు, కార్మికులు, వారి కుటుంబాల అవసరాలకు అనుగుణంగా వైద్య మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జిల్లా ఆసుపత్రికి అవసరమైన నిధులు, వైద్య పరికరాలు సమకూర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. అనకాపల్లి జిల్లా వేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన వైద్య మౌలిక వసతులు కల్పించడం అత్యంత అవసరం. ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ జిల్లా ఆసుపత్రిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, పరిశ్రమలు, సీఎస్ఆర్ సంస్థల సహకారంతో ముందుకు సాగుతాం అని వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల పై వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించవచ్చని అన్నారు. ప్రజలు వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అనకాపల్లిలోనే అన్ని ప్రధాన వైద్య సేవలు అందేలా చేయడమే తమ సంకల్పమని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఏపీయుఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, డిప్యూటీ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, ఐఏఎస్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, పరిశ్రమల ప్రతినిధులు, జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వరరావు, పొన్నగంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, పరిశ్రమల ప్రతినిధులు, సీఎస్ఆర్ సంస్థలు, వైద్యులు, వైద్య సిబ్బందికి, ఎంపీ రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన

**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 12:** పట్టణ పరిధిలో ఉన్న తాకశి వీధుల్లో నూకాంబిక అమ్మవారి ఆలయంలో కృష్ణ అష్టమి ఉత్సవాలులో భాగంగా శ్రీకృష్ణ యువజన సంఘం కారుకొండి కన్నబాబు ఆధ్వర్యంలో శనివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, 84వ వార్డ్ అధ్యక్షులు కోరుకొండ రాఘవ, 82వ వార్డ్ అధ్యక్షులు అల్లు త్రినాథ్, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, భారీ అన్న సమారాధన సమారాధాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో తాకాసి సత్యం దొర, తాకాసి నగేష్, కిషోర్, చొప్ప నాగేష్, అల్లరి సురేష్, తాకశి వీధి పెద్దలు పాల్గొనడం జరిగింది.





# పాదయాత్రే.. సర్వరోగనివారిణి....

ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల క్యాడర్‌తో, నేతలతో మాట్లాడేటప్పుడు కళ్లు మూసుకుందాం.. కాలం గడిచిపోతుంది అనేఊతపదాన్ని పదే పదే వాడుతుండటం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిత్యం క్షేత్రస్థాయిలో ఎండగట్టడం, ప్రజల్లో ఉండి నిరసనలు చేయడం కంటే.. ఐదేళ్ల కాలాన్నిదాటవేయడమే ప్రధాన వ్యూహంగా ఆయన భావిస్తున్నట్లు కనిపిస్తోంది. మరో ఏడాది ఓపిక పడితే కళ్లు మూసుకునేలోపు పాదయాత్ర సమయం వచ్చేస్తుందని, ఆ ఒక్క పాదయాత్ర చేస్తే చాలు మళ్లీ ఓటర్లుబ్రహ్మరథం పడతారని క్యాడర్‌కు నూరిపోస్తున్నారు. అయితే, వైసీపీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్రమైన రాజకీయ, సంస్థాగత సమస్యలకు పాదయాత్ర అనేది సర్వరోగ నివారిణి అని జగన్ నమ్మడం ఎంతవరకు సమంజసం?ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయంలో పాదయాత్రలకు ఒక ప్రత్యేకమైన గ్లామర్, ఆకర్షణ ఉండేవి. వైఎస్ రాజశేఖర రెడ్డి, చంద్రబాబు నాయుడు, ఆ తర్వాత వైఎస్ జగన్ చేసినపాదయాత్రలు వారిని అధికార పీఠం ఎక్కించాయన్నది పచ్చి నిజం. కానీ, ఒకే రాజకీయ వ్యూహం ప్రతిసారీ పలికిస్తుందనుకోవడం పొరపాటే. 2019 నాటికి ఉన్న పరిస్థితులు, సోషల్ మీడియా ప్రభావం,ఓటర్ల మానసిక స్థితి వేరు.. నేటి పరిస్థితులు వేరు. ఒకప్పుడు పర్యటనల ద్వారా ప్రజలను కలవడం కొత్తగా ఉండేది, కానీ ఇప్పుడు డిజిటల్ యుగంలో నాయకుడి ప్రవర్తన, ప్రతిస్పందనలు ప్రతిరోజూ ప్రజలవద్దకే చేరుతున్నాయి. కేవలం ఎన్నికల ముందు ఐదు వేల కిలోమీటర్లు నడిచేస్తే అధికార పీఠం దక్కేంత అమాయకంగా నేటి ఓటర్లు లేరు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడటం,క్షేత్రస్థాయిలో కేడర్‌ను ముందుకు నడిపించడం ప్రధాన బాధ్యత. కానీ, "కళ్లు మూసుకుంటే ఐదేళ్లు గడిచిపోతాయి అనే ధోరణి పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యకర్తలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలు, కేసులు, స్థానిక వివాదాల్లో తమకు అండగా నిలబడే నాయకత్వం కరువైందనే భావన వైసీపీ శ్రేణుల్లో ఉద్భవిస్తోంది.ప్రజా పోరాటాలు చేయకుండా, కేవలం తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై ఎన్నికల ముందు వస్తా అని చెప్పడం వల్ల పార్టీ క్షేత్రస్థాయి పునాదులు మరింత బలహీనపడే ప్రమాదం ఉందనే విశ్లేషణలువస్తున్నాయి.నేటి ఓటర్లు, ముఖ్యంగా జెన్ జీ, తటస్థ ఓటర్లు ఒక నాయకుడు నిరంతరం ఎలా స్పందిస్తున్నాడు, అసెంబ్లీకి వెళ్తున్నారా లేదా, ప్రజా సమస్యలపై ఎలాంటి ప్రతిపాదనలు ఇస్తున్నారనేదిగమనిస్తున్నారు. 2019లో ఇచ్చిన హామీలు, ఆ తర్వాత ఐదేళ్ల పాలనను అనుభవించిన ప్రజలు, ఇప్పుడు కేవలం ఓదార్పులు లేదా సుదీర్ఘ నడకలకే ఓటేస్తారని భావించడం రాజకీయ అపరిపక్వత కిందకేవస్తుంది. పాదయాత్రలకు ఉన్న వాల్యూ కాలక్రమేణా తగ్గిపోయింది. పవన్ కల్యాణ్ చేసిన వారాహి యాత్ర లేదా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలు సైతం సాంప్రదాయ పాదయాత్రల రూపురేఖలనుమార్చేశాయి. ఈ నేపథ్యంలో జగన్ పాత తరహా పాదయాత్రనే మళ్లీ నమ్ముకోవడం పెద్ద రిస్క్.వైసీపీ ఎదుర్కొంటున్న అసలు సమస్య పాదయాత్ర లేకపోవడం కాదు. ప్రతి చిన్న విషయానికీ అధినేతపైనేఆధారపడే సంస్కృతి ఉంది. ఇలాంటి సమయంలో కళ్లు మూసుకుందాం అనే మంత్రం జపిస్తే..

రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికికే ప్రమాదం వస్తుంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న పార్టీకి, నిరంతర ప్రజా ఉద్యమాలే ఊపిరి పోస్తాయి తప్ప, రాబోయే పాదయాత్ర కోసం చేసే నిరీక్షణ కాదు. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ను ఒక మాయాజాలంగా భావిస్తున్నారు. కానీ రాజకీయాల్లో కాలం

దానంతట అదే మాయలు చేయదు. ప్రజా సమస్యలపై పోరాడకుండా, కేవలం కళ్లు మూసుకుని కాలం గడిపేస్తే మళ్లీ జనం ఓటేస్తారనుకోవడం రాజకీయ భ్రమ మాత్రమే. 2029 నాటికి రాజకీయసమీకరణాలు, జనాభా మార్పులు, ఓటర్ల ప్రాధాన్యతలు ఎలా ఉంటాయో అంచనా వేయకుండా, ఒకే సెంటిమెంట్‌ను పదే పదే నమ్ముకుంటే అది వైసీపీకే పెద్ద దెబ్బగా మారే అవకాశం ఉందనేది రాజకీయవిశ్లేషకుల స్పష్టమైన అభిప్రాయం

# చిన్న శీను ఓపెనర్ మాత్రమే!

ఉత్తరాంధ్ర రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. దీనికి క్షేత్రస్థాయి పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో దశాబ్దాల పాటురాజకీయాన్ని శాసించిన ఉద్దండులైన సీనియర్ నేతలు సైతం ఇప్పుడు వైసీపీ జెండా మోసేందుకు వెనుకంజ వేస్తున్నారు. గత ఎన్నికల్లో అధికార దర్పం, అపరిమితమైన ఆర్థిక బలం, పటిష్టమైనయంత్రాంగం ఉండి కూడా దాదాపుగా ప్రతి నియోజకవర్గంలో 50 వేల ఓట్లకు పైగా భారీ వ్యత్యాసంతో ఓడిపోవడం సదరు నేతల ఆత్మవిశ్వాసాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. ఆ ఘోర పరాభవం తర్వాతేఅనేకమంది సీనియర్లు సైలెంట్ అయిపోగా, మరికొందరు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు.ఉత్తరాంధ్ర సామాజిక సమీకరణాలను, ప్రజల ఆలోచనా ధోరణిని నిశితంగా పరిశీలిస్తే.. వైఎస్ఆర్‌సీపీ మళ్లీపూర్వవైభవాన్ని పుంజుకోవడం దాదాపు అసాధ్యమనే భావన రాజకీయ వర్గాల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో తమ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పరిస్థితిని ముందే అంచనా వేసిన సీనియర్

నాయకులు ఒక వ్యూహాత్మక నిర్ణయానికి వచ్చారు. తాము ప్రత్యక్ష రాజకీయాల నుంచి గౌరవప్రదంగా రిటైర్మెంట్ ప్రకటించడం లేదా క్రియాశీల పాత్ర నుంచి తప్పుకోవడం ఒక మార్గమైతే.. తమ వారసులను,ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని కూటమి పార్టీలైన టీడీపీ లేదా జనసేనలోకి పంపించడం మరో



ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు.ముఖ్యంగా విజయనగరం, విశాఖ జిల్లాల్లో బారీ స్థాయిలో సాగుతున్న ఈ వలసలు కేవలం ఆరంభం మాత్రమే. స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రాదేశిక, పురపాలక వర్గాల్లో ఉనికి కాపాడుకోవడానికి స్థానిక నేతలు డిఫెన్స్‌లో పడ్డారు. వైసీపీ గుర్తుపై పోటీచేస్తే గెలుపు అవకాశాలు శూన్యమని భావిస్తున్న వీరు, కూటమిలోని ఏ పార్టీ తలుపు తడితే ఆ పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు.

అధికారంలో ఉన్న కూటమి మద్దతు లేకుండా క్షేత్రస్థాయిలోరాజకీయాలు చేయడం సాధ్యం కాదనే స్పష్టత రావడంతో, క్యాడర్ మొత్తం ఒక్కొక్కటిగా ఖాళీ అవుతోంది.పార్టీ కేంద్రీకృత నాయకత్వ శైలి, ఎన్నికల ఫలితాల తర్వాత కనీస దిశానిర్దేశం లేకపోవడం కూడా ఈసీనియర్ల నిష్క్రమణకు వేగవంతం చేస్తోంది. ఏ రాజకీయ పార్టీకైనా క్షేత్రస్థాయి నాయకులే ఆయువుపట్టు.

కానీ ఉత్తరాంధ్ర వ్యాప్తంగా అగ్రనేతల నుంచి క్షేత్రస్థాయి ప్రసిద్ధ ముఖాల వరకు అందరూ జెండా

ఎత్తేస్తుండటంతో వైసీపీ పూర్తిగా దెబ్బతింది. రాబోయే స్థానిక పోరు ముగిసేనాటికి ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్‌సీపీ బోర్డు తిప్పేయడం లేదా నామమాత్రపు స్థానానికి పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# వంద శాతం స్ట్రైక్ రేట్ పై దృష్టి

ఏపీలో స్థానిక సంస్థల వేడి రాజుకుంది. అయితే సాధారణంగా ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు ముందుగా తమ ఆసక్తిని వ్యక్తం చేస్తారు. అలా కూటమిలోని మూడు పార్టీలలో ఔత్సాహికులు తమ అభిలాషనువ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారికంగా ఎవరూ బయటకు చెప్పలేకపోతున్నారు. దానికి కూడా కూటమిగా ఉండడం. ఎవరికి వారుగా ముందుగా ప్రకటించుకోవద్దని తమ పార్టీల నాయకులకు కూటమిపార్టీల అధినాయకత్వాలు హెచ్చరించిన నేపథ్యం ఉంది. అదే సమయంలో సీట్లు ఎవరికి ఎంత శాతం అన్న లెక్క ముందు తేల్చుకోవాలని చూస్తున్నారు. ఐక్యంగా పోటీ చేయడానికే కూటమి పార్టీలుసూత్రప్రాయంగా నిర్ణయించాయి. దాంతో సర్దుబాటు కోసం సీట్ల విషయంలో చర్చకు మూడు పార్టీల అధినాయకత్వాలు కలిసి చర్చించడానికి సిద్ధపడుతున్నాయి ఇక కూటమి పార్టీలలో ముఖ్యమైన మిత్రపక్షం జనసేన. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకృతి వైద్యం కోసం కేరళం వెళ్ళిన సంగతి విధితమే. ఆయన ఇపుడు అక్కడే ఉన్నారు. ఆయన ఎపుడు వస్తారు అంటే ఎవరికి వారికి ఊహాగానాలు ఉన్నాయి.అయితే తాజాగా జనసేన పార్టీ సామావేశంలో ఆ పార్టీ సీనియర్ నేత మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ నెల 15న పవన్ వస్తారు అని చెప్పడం జరిగింది. ఆయన పార్టీ ఆఫీసుకి వచ్చి స్థానిక సంస్థలఎన్నికల మీద సమీక్షలు నిర్వహిస్తారు అని చెప్పారు. పవన్ బీ ఫారాలు ఇస్తారని ఆయన సంతకం చేసిన బీ ఫారాలు ఉన్న వారే అభ్యర్థులుగా ఉంటారని ఈ లోగా ఎవరు పోటీ చేస్తామని ప్రకటించుకున్నాఅది తొందరపాటు వ్యక్తిగతం అవుతుందని అంటున్నారు. దాంతో పవన్ వచ్చాక కూటమి నేతల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో చర్చలు జరుగుతాయని అంటున్నారు మరో వైపు చూస్తే బీజేపీ కూడాసీట్ల సర్దుబాటు విషయంలో ఫోకస్ పెట్టింది అని అంటున్నారు. ఆ పార్టీ కూడా కూటమితో పొత్తులో ఉంటే గణనీయంగా సీట్లు గెలుచుకోవచ్చు అని భావిస్తోంది. ఈసారి ఆ పార్టీ నుంచి కూడా అనేక మందిపోటీకి తయారుగా ఉన్నారు. విశాఖ, రాజమండ్రి మేయర్ సీట్ల కోసం బీజేపీ పట్టుబడుతోంది. అలాగే జెడ్పీల విషయానికి వస్తే అల్లూరి జిల్లాతో పాటు గోదావరి జిల్లాలు కోస్తాలో కొన్ని కోరుకుంటోంది అనిఅంటున్నారు. ఈ ప్రచారం ఇలా ఉండగానే స్థానిక ఎన్నికల విషయంలో ఏపీ బీజేపీ

ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్ స్పందించారు. స్థానిక ఎన్నికల్లో సీట్ల పంపకాలపై క్లారిటీ రాలేదు అని ఆయన చెప్పడం విశేషం.రానున్న మూడు రోజులలో కూటమి పార్టీలు కూర్చుని చర్చిస్తామని చెప్పారు. అలాగే స్థానిక ఎన్నికల పోటీ విధివిధానాలపై చర్చ ఉంటుందని అన్నారు. ఈసారి బీజేపీ నుంచి కూడా వంద శాతం స్ట్రైక్ రేట్‌కోసం ప్రయత్నిస్తామని మాధవ్ చెప్పడం విశేషం. స్థానిక ఎన్నికలపై ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ స్పందన చూస్తే మరో మూడు రోజులలో కూటమి పార్టీలు కలిసి కూర్చుని చర్చిస్తాయని క్లారిటీ అయితే వచ్చింది. వినాయకచవితి పండుగ దగ్గరలో ఉంది. అది అయిన తరువాత ఈ నెల 16న చంద్రబాబు పవన్ కళ్యాణ్ మాధవ్ సీట్ల సర్దుబాటు గురించి కీలక చర్చలు జరుపుతారని అంటున్నారు. చూడాలి మరి

ఏమి జరుగుతుందో.

## రేసులోకి వచ్చిన ఆనం

నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రస్తుతం యాక్టివ్ పాలిటిక్స్‌లోనే ఉన్నారు. ఆయన రాజకీయ రిటైర్మెంట్ ప్రకటించలేదు. అయితే.. ఆయన రిటైర్ అవుతున్నారని.. ఆయనవారసుడు ఎవరు ? అంటూ.. రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ, కూటమి ప్రభుత్వంలో దేవాదాయ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలునిర్వహిస్తున్న ఆనం విషయం తరచుగా తెరమీదికి వస్తోంది. దెబ్బకు డిలీట్ ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నారని చెబుతున్నారు. కానీ, ఆనం ఎక్కడా అసలు ఈ విషయం చెప్పలేదనిఅంటున్నారు. రిటైర్మెంట్ గురించిన వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని అంటున్నారు. మంత్రిగా ఆయన ప్రస్తుతం ఆత్మకూరు పట్టణ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి పనుల్లో (రోడ్ల విస్తరణ, క్రీడాప్రాంగణాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి) పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారు. దీంతో ఇప్పుడు ఆనం యూటర్న్ తీసుకున్నారన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్నచర్చ.మరో మూడేళ్ల తర్వాత..పోటీకి రెడీ కాలేరన్న వాదన సహజం. అయితే.. ఆత్మకూరుతో తనకు ఉన్న బంధం నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోనూ పోటీకి రెడీ అవుతానంటూ.. తన అనుచరులకు చెపుతున్నారట. కాబట్టి ప్రస్తుతానికి

ఆత్మకూరు బరిలో వేరే వారు వస్తారనే ప్రశ్నే లేదు; ఆయనే అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే పోటీ చేయనున్నారు.. అని అంటున్నారు.టీడీపీ ఆలోచన మరో విధంగా ఉందని

తెలుస్తోంది. ప్రస్తుతం ఆనం.. టీడీపీ తరఫున ఆత్మకూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ నిర్ణ యించింది. ప్రధానంగా.. నారా లోకేష్

నాయకత్వాన్ని పెంచే దిశగా సమాలోచనలు చేస్తున్న దరిమిలా.. వృద్ధ నేతలను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆనంను నామినేటెడ్‌పదవికి షిఫ్ట్ చేసి.. ఆత్మకూరును వేరే వారికి ఇచ్చే

ఆలోచనలో ఉన్నారన్నది స్థానికంగా జరుగుతున్న చర్చ. కానీ, ఆనం మాత్రం.. ఈ విషయాలు వెలుగు చూస్తున్న క్రమంలో మరింత యాక్టివ్ అవుతుండడం గమనార్హం.

## నాగబాబుకు జోడు పదవుల రచ్చ..

జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ (కేబినెట్ హోదా) కొణిదెల నాగబాబు చిక్కుల్లో పడ్డారా?. ఆయనకు జోడు పదవుల వివాదం తలనొప్పిగా మారబోతుందా?. సోషల్‌మీడియా వేదికగా అదే చర్చ జరుగుతోంది.. జోడు పదవుల అంశం తెరపైకి వచ్చింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం జోడు పదవులు ఉండకూడదంటూ సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చ మొదలైంది.గతంలో జయా బచ్చన్‌పై జోడు పదవులతో అనర్హత వేటు పడిందని.. ఎమ్మెల్సీగా ఉన్న నాగబాబుపై అనర్హత వేటు పడుతుందని కొందరు ట్వీట్‌లు చేశారు.ఏపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ నాగబాబును ఏపీ గ్రీన్‌ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించి కేబినెట్ హోదా కల్పించింది. ఆయన జీతభత్యాలు, అలవెన్సులకు సంబంధించి జీవోలో పేర్కొన్నారు. అయితే ఏదైనా ఉభయ సభల్లో సభ్యులుగా ఉన్నవారు ఇతరలాభదాయక పదవుల్లో ఉండకూడదని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఏ)ని గుర్తు చేశారు.. ఒక వ్యక్తి అటు కేంద్ర ప్రభుత్వంలో కానీ,ఇటు రాష్ట్ర ప్రభుత్వంలో కానీ లాభదాయకమైన పదవిలో ఉంటే.. వారి రాష్ట్ర శాసనసభ లేదా శాసనమండలి సభ్యుడిగా పదవిలో కొనసాగడానికి అనర్హుడవుతారని రాజ్యాంగంలో స్పష్టం ఉందని పేర్కొన్నారు.ఈ నిబంధనను ఉల్లంఘిస్తూ ఎమ్మెల్సీ నాగబాబుకు కేబినెట్ హోదా, నెలకు 3.80 లక్షల రూపాయల జీతభత్యాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది నూటికి నూరు శాతంఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ (లాభదాయక పదవి) కిందకు వస్తుంది కాబట్టి ఎమ్మెల్సీ నాగబాబు మీద అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు. నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఉండగానే మళ్లీ ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్

కమిటీ ఛైర్మన్ పదవి కేబినెట్ ర్యాంకుతో ఇవ్వడం, వేతనం పొందడం రాజ్యాంగ విరుద్ధమనేది కొందరి వాదన.. ఇదే అంశాన్ని ట్వీట్‌లో ప్రస్తావించారు.గతంలో జయాబచ్చన్‌పై ఇలాగే అనర్హత వేటుపడిందంటున్నారు. జయా బచ్చన్ గతంలో సమాజ్‌వాదీ పార్టీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న సమయంలో.. మళ్లీ ఉత్తరప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. భారత

రాజ్యాంగం ప్రకారం ఈ పదవి ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ (లాభదాయక పదవి) పరిధిలోకి వస్తుందని ఎన్నికల సంఘం పేర్కొంది. జయా బచ్చన్ రాజ్యసభ ఎంపీ పదవిపై మార్చి 2006లో అనర్హత వేటు పడింది.

జయా బచ్చన్ మాత్రమే కాదు మరికొన్ని ఉదాహరణలు ఉన్నాయని చెబుతున్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(1)(ఏ) ప్రకారం.. ఒక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి ప్రభుత్వం నుంచివేతనం, ప్రతిఫలం వచ్చే మరో లాభదాయక పదవి (ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్)లో ఉండకూడదు. ఒకవేళ లాభదాయక పదవిని చేపడితే ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ పదవిపై అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది.ఈ రూల్‌నే ప్రధానంగా నాగబాబు విషయంలో ప్రస్తావిస్తున్నారు. అదే సమయంలో నాగబాబుపై అనర్హత వేటు పడకుండా ఏపీ ప్రభుత్వానికి మరో వెసులుబాటు కూడా ఉందనే వాదన వినిపిస్తోంది. ఇక్కడమినహాయింపు చట్టాన్ని ప్రధానంగా గుర్తు చేస్తున్నారు. ఈ చట్టం ప్రకారం.. రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేకంగా చట్టం చేసి కొన్ని పదవులకు ఈ అనర్హత నుంచి మినహాయింపు ఇచ్చే అధికారం కూడా ఉందనికొందరు గుర్తు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛన్ల చెల్లింపు అనర్హతల తొలగింపు చట్టం, 1953 ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కార్పొరేషన్లు, సొసైటీలు, కమిటీల ఛైర్మన్ పదవులను ఈమినహాయింపు జాబితాలో చేరుస్తుంది. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నాగబాబు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవిని.. అనర్హతల తొలగింపు చట్టం ప్రకారం.. మినహాయింపు పొందిన పదవిగా గుర్తించాల్సిఉంటుంది. అప్పుడు న్యాయపరంగా ఎలాంటి చిక్కులు ఉండవనే మరో వాదన తెరపైకి వచ్చింది. రెండు పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు ఒక పదవికి మాత్రమే ఆర్థిక వేతనం తీసుకోవడం, రెండో పదవికిఅలవెన్సులను కేవలం అధికారిక ఖర్చులకు మాత్రమే పరిమితం చేయొచ్చు. అప్పుడు లాభదాయక పదవి వివాదం రాకుండా చూడొచ్చు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాగబాబు పదవిని అనర్హతలతొలగింపు చట్టం పరిధిలోకి తీసుకొచ్చినా.. నిబంధనల ప్రకారం ఆర్థిక ప్రయోజనాల విషయంలో మార్పులు చేస్తే చట్టబద్ధమైన పదవిగా మారుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలోప్రస్తావిస్తున్న అంశాలపై ఏపీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## వాల్తేరు డిపో వద్ద ఆర్టీసీ బస్సు పూర్తిగా దగ్ధం

విశాఖ నగరంలో శనివారం తెల్లవారుజామున ఒక భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది నెల్లూరు నుంచి ప్రయాణికులతో విశాఖ పట్నం చేరుకున్న ఒక ఏపీఎస్ఆర్టీసీ (ఇంద్రా-రాజ) బస్సు వాల్తేరుడిపో సమీపంలో నిలిపి ఉంచగా ఆకస్మాత్తుగా మంటలు అంటుకుని నిమిషాల వ్యవధిలోనే పూర్తిగా దగ్ధమైంది నెల్లూరు నుంచి సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఈ బస్సు విశాఖకు చేరు కుంది అనంతరం వాల్తేరుడిపో వెలుపల బస్సును నిలిపి ఉంచారు అయితే, శనివారం తెల్లవారు జామున ఒక్కసారిగా బస్సు ఇంజిన్ భాగం నుండి దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. బస్సు ఖాళీగా ఉన్న సమయంలోనే ఈప్రమాదం జరగడంతో ఒక పెద్ద ముప్పు తప్పింది నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి విస్తరించి వాహనం పూర్తిగా దగ్ధం అయ్యింది బస్సు తగల బడుతున్న విషయాన్ని గమనించినస్థానికులు సిబ్బంది వెంటనే పోలీసుల కు,అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు ఘటనా స్థలానికి చేరు కున్న ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు ఆర్టీసీ ఉన్నతాధికారులు,పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీ లించారు బస్సులో మంటలు చెలరేగడానికి షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా మరేదైనా సాంకేతిక లోపమా అనే కోణంలో పోలీసులు ఆర్టీసీ సాంకేతిక విభాగంఅధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ ప్రమాదం లో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం తో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు



బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు 2026ను భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అధికారికంగా ప్రారంభించారు. సందర్భంగా మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సమస్యల పరిష్కారం దిశగా బాధ్యతలు తీసుకునేందుకు భారత్? సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదని ప్రధాని ఉద్ఘాటించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ గవర్నెన్స్ మెరుగుపరచడానికి 10 సూత్రాలతో కూడిన ఒక సమగ్ర రోడ్‌మ్యాప్‌ను ప్రధాని మోదీ ప్రతిపాదించారు.

“మీ అందరికీ స్వాగతం పలకడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రధాన్యతలు. వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఈ దార్శనికతను దృష్టిలో ఉంచుకొని, 350 కిపైగా సమావేశాలు నిర్వహించాం. సుమారు 30 నగరాల్లో మీ బృందాలకు స్వాగతం పలికే అ వకాశం మాకు లభించింది. బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ఇందులోని సభ్యదేశాల ప్రజలకు మనం భరోసా కల్పించాలి. పరస్పర సహకారంతో బ్రిక్స్ దేశాలు మరి అభివృద్ధి చెందాలి. ముఖ్యంగా అంతర్జాతీయ సమస్యలకు మనం పరిష్కారం చూపించాల్సి ఉంది. మనం వేసే ప్రతి అడుగులో మానవాభివృద్ధే కాలం కావాలి. అంతేకాదు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా సంస్కరణలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఘర్షణలను పరిష్కారం చూపించాలి. ఇందుకోసం మనం ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. అలాగే ఏఐ, సైబర్ స్పేస్?, బయోటెక్నాలజీ రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలి. అంతేకాదు గ్లోబల్ సౌత్ దేశాలకు దిశానిర్దేశం చేయాలి’ అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదు!**

“మనం బ్రిక్స్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇదొక చారిత్రాత్మక మైలురాయి. మానవ జీవితంలో 20ఏళ్ల వయస్సు అనేది పరిణితి, బాధ్యతతో కూడిన ఒక కొత్త దశకు నాంది పలుకుతుంది. ఇది బాధ్యతలు, ఆకాంక్షలతో ముడిపడే, సామర్థ్యాలను కొత్త దిశను కనుగొనే దశ. నేడు బ్రిక్స్ కూడా సరిగ్గా ఇలాంటి పరిణితి చెందిన దశలోనే ఉంది. మనం ఒకరి దృక్పథాలను మరొకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. మన విధానం ఎవరికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలుపుకుపోవడమే మన లక్ష్యం. ఇప్పుడు బ్రిక్స్? దేశాల ఐక్యతను, ఏకాభిప్రాయాన్ని ప్రపంచ వేదికపై స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైంది.”

**సంస్కరణలు చేపట్టాల్సిందే!**

రానున్న 20 ఏళ్ల కోసం ఒక సరికొత్త, ప్రతిష్ఠాత్మకమైన ఎజెండాను రూపొందించాలని ప్రధాని మోదీ బ్రిక్స్? దేశాలకు పిలుపునిచ్చారు. “బ్రిక్స్ అధ్యక్ష పదవి ఏటా మారుతున్నప్పటికీ, అది మన సంస్థాగత వేగానికి ఆటంకం కలగకూడదు. ఇందుకోసం మన ఒక ప్రత్యేకమైన పర్యవేక్షణ వ్యవస్థను (ట్రోయ్కా-ుతీశీఱఓ ఖతీతీఖఅస్త్రవఎవత్) ఏర్పాటు చేయాలి. దీని వల్ల ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కలుగుతుంది. అలాగే ప్రతి నిర్ణయానికి సంబంధించిన నోడల్ పాయింట్, కాలపరిమితి, పని ఎంత వరకు వచ్చిందో రికార్డు చేయడానికి ఒక సురక్షితమైన రిపోజిటరీ (డిజిటల్ స్టోరేజ్)ని ఏర్పాటు చేయాలి” అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ మరింత బలోపేతం**

“బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రపంచ సంస్కరణల కోసం మనం ఒక మార్గాన్ని కూడా సుగమం చేయాలి. ప్రస్తుత ప్రపంచ పాలనా విధానం (గ్లోబల్ గవర్నెన్స్) నిర్మాణం ఒక పిరమిడ్?లా ఉంది. అధికారం, నిర్ణయాధికారాలు కేవలం పైనున్న కొన్ని దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. కింది శ్రేణిలో ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితమవుతున్నప్పటికీ, వాటిని మార్చగల శక్తి వాటికి లేదు. అందుకే ఈ పద్ధతి మారాలి. ఇందుకోసం సంస్కరణలు చేపట్టాలని” మోదీ పేర్కొన్నారు.

**ఉమ్మడి ప్రకటన**

కాగా, ఈ రోజు బ్రిక్స్ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి ప్రకటన చేయనున్నాయి. శనివారం జరిగిన సుదీర్ఘమైన చర్చల తర్వాత బ్రిక్స్ దేశాలు ఓ ఏకాభిప్రాయానికి వచ్చాయి. పలు వివాదాస్పద అంశాలపై భేదాభిప్రాయాలు వ్యక్తమయినప్పటికీ, భారత్? నిరంతర చర్చలు, సంప్రదింపుల ద్వారా సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ మధ్య ప్రాంతీయ, భౌగోళిక, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, వారంతా ఒకే వేదికపైకి వచ్చి ఈ ఉమ్మడి ప్రకటనకు అంగీకరించేలా చేయడంలో భారత్ విజయం సాధించింది.

# దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

సభ్యదేశాల ఆమోదంతో బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను శనివారం ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారు. భారత్ దైత్యం ఫలితంగా, విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు అరబ్ దేశాలైన ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా ఆమోదం తెలిపడం విశేషం. ఈ ప్రకటనకు ముందు జరిగిన చర్చలు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగాయి. ఎందుకంటే ప్రారంభంలో ఇరాన్, యూఏఈలు కఠిన వైఖరి అవలంభించాయి. బ్రిక్స్ అనేది పూర్తిగా ఏకాభిప్రాయంతో నడిచే కూటమి, కనుక ఏ ఒక్క సభ్యదేశం వ్యతిరేకించినా సరే ఉమ్మడి ప్రకటన నిలిచిపోతుంది. ఇలాంటి తరుణంలో భారత్ అద్భుతమైన దౌత్య విజయం సాధించింది. శనివారం జరిగిన బ్రిక్స్ కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ ఏకాభిప్రా యంతో ఒక జాయింట్ డిక్లరేషన్‌ను ఆమోదించాయి. పశ్చిమాసియా సంక్షోభం విషయంలో ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నప్పటికీ, తెరవెనుక జరిగిన వరుస చర్చల ఫలితంగా ఈ ప్రతిష్టంభనకు తెరపడింది. దీనితో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఈ జాయింట్ డిక్లరేషన్ ఆమోదం పొందినట్లు తాజాగా అధికారికంగా ప్రకటించారు.

**పాత వ్యవస్థలు ఇక పనికిరావు!**

ఈ బ్రిక్స్ సదస్సు ప్రారంభ సెషన్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్?పింగ్?తో కరచాలనం చేస్తూ కనిపించారు. సదస్సు ముగింపు ఉపన్యాసంలో మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. “మారుతున్న ప్రపంచాన్ని పాతపడిపోయిన వ్యవస్థలు నడపలేవు. నేటి చర్చల ద్వారా ఈ విషయం స్పష్టమైంది. ప్రాతినిధ్యం, స్పందన, నియమ నిబంధనల రూపకల్పనలో కచ్చితంగా సంస్కరణలు అవసరం. అలాగే భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో, వాటి నియంత్రించే నిబంధన రూపకల్పనలో గ్లోబల్ సౌత్? దేశాలకు సమాన భాగస్వామ్యం ఉండాలని మేము నొక్కి చెప్పాము. నిర్ణయాలకు, వాటి ఫలితాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని- భాగస్వామ్యం, ఉమ్మడి కార్యాచరణ ద్వారా మాత్రమే పూడ్చగలం. ఈ రోజు ఆమోదించిన దిల్లీ డిక్లరేషన్? మన ఉమ్మడి సంకల్పానికి ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. ఈ తీర్మానాలను ఆచరణాత్మక ఫలితాలుగా మార్చవలసిన బాధ్యత ఇప్పుడు మనందరిపైనై ఉంది” అని మోదీ పేర్కొన్నారు.

ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది.

**డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం**

వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీలలోనే ఎక్కువగా జరగాలని, సరిహద్దు చెల్లింపుల కోసం ఆచరణాత్మక పరిష్కారాలను సులభతరం చేయాలని డిక్లరేషన్ పేర్కొంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు, బలవంతపు చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ ప్రదర్శించాలని పిలుపునిచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ డిక్లరేషన్ తీవ్రంగా ఖండించింది. సరిహద్దు ఉగ్రవాదం, ఉగ్ర నిధులు అరికట్టాలని, ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ వైఖరి వీడాలని స్పష్టం చేసింది. అలాగే అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను, పెరుగుతున్న అణ్వస్త్ర ప్రమాదాలను ఖండించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ, గ్లోబల్ మిలిటరీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు శిలాజ ఇంధనాలు ఇంకా అవసరమేనని స్పష్టం చేస్తూనే, పర్యావరణ అనుకూల ఇంధనాల వైపు మారాలని డిక్లరేషన్ సూచించింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు తీర్మానించాయి. ఆర్థిక, సామాజిక వృద్ధిలో నిర్ణయాధికారులుగా మహిళల పాత్ర అత్యంత కీలకమని న్యూదిల్లీ డిక్లరేషన్ గుర్తించింది.

# ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే



భారత ఎన్నిక వ్యవస్థపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని అన్నారు. ఓటర్ల జాబితాల తయారీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ ధ్రువీకరణ జరుగుతోందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారని, అందుకే ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల ప్రక్రియల్లో భారత్‌ది ఒకటని పేర్కొన్నారు. గుజరాత్ యూనివర్సిటీలోని అటల్ కలాం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్లతో పరస్పర సమావేశం కార్యక్రమంలో సీఈసీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానేనని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. రాజకీయ పార్టీలు, వారి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని అన్నారు. లేని వారు, వేరే ప్రాంతానికి తరలిపోయిన వారు మరణించిన వారు, డూప్లికేట్ నమోదులు, విదేశీయుల పేర్లు వంటి అంశాలను గుర్తించాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు లభించిన వెంటనే వారి పేర్లను నమోదు చేసే ప్రక్రియపై బీఎల్ఓలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. బీఎల్ఓలు తమ ప్రాంతాల్లోని ఓటర్ల ఇళ్లకు వెళ్లి నేరుగా వివరాలను సేకరించి, అవసరమైన సమాచారాన్ని ధ్రువీకరిస్తున్నారని తెలిపారు. తగిన పత్రాల సమర్పణ, వివరాల మ్యాపింగ్, అవసరమైన చోట విచారణ వంటి ప్రక్రియల ద్వారా ఓటర్ల జాబితాల కచ్చితత్వాన్ని పెంచుతున్నట్లు వివరించారు.

**ఈవీఎం, వీవీప్యాట్‌లపైనా ధ్రువీకరణ**

పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతను ఈవీఎం, వీవీప్యాట్ తనిఖీలు కీలకమని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్? పోలింగ్ నిర్వహించి యంత్రాల పనితీరును పరిశీలిస్తారని చెప్పారు. పోలింగ్ పూర్తైన తర్వాత ఈవీఎంల్లో నమోదైన ఫలితాలకు సంబంధించిన ప్రక్రియను కూడా అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలోనే పూర్తి చేస్తారని వివరించారు అవసరమైన పత్రాలపై వారి సమక్షంలో సంతకాలు తీసుకుంటారని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలోనూ పలు దశల్లో ధ్రువీకరణ ఉంటుందని సీఈసీ వెల్లడించారు. ఈవీఎంలలో నమోదైన ఓట్ల సంఖ్యను ఫామ్-17సీలో పేర్కొన్న ఓట్ల వివరాలతో అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో సరిపోల్చుతారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశలో అభ్యర్థులు, వారి ప్రతినిధులకు పరిశీలించే అవకాశం ఉండటం వల్లే వ్యవస్థ పారదర్శకంగా కొనసాగుతోందని వివరించారు.

**ఓటర్ల జాబితాల స్వచ్ఛతకు ప్రత్యేక చర్యలు**

ఓటర్ల జాబితాల స్వచ్ఛత, కచ్చితత్వాన్ని కాపాడేందుకు ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపడుతోందని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు.

బీఎల్ఓలు తమకు సమయం దొరికినప్పుడల్లా సంబంధిత ప్రాంతంలోని ఓటర్ల జాబితాను పరిశీలించాలని సూచించారు. అర్హులైన యువ ఓటర్ల పేర్లను చేర్చేందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. దేశ ప్రజాస్వామ్యానికి ఇది అందించగల గొప్ప సేవల్లో ఒకటని అన్నారు.

**యువతకు ‘ఈసీఐనెట్’పై అవగాహన**

అహ్మదాబాద్‌లో జరిగిన ‘ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ అండ్ ఈసీఐనెట్’ ఐదో ప్రాంతీయ సదస్సులోనూ సీఈసీ పాల్గొన్నారు. యువతలో ఎన్నికల అవగాహన, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంపై ఈ సమావేశంలో చర్చించారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల ప్రజలకు ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకునే విషయంలో సహకరించాలని జ్ఞానేశ్ కుమార్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు యువతలో ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

బ్రిక్స్ వేదికగా భారత్ తన దౌత్య బలాన్ని మరోసారి చాటుకోవాలని కాంగ్రెస్ కోరింది. ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో భారత్‌పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బ్రిక్స్ సదస్సు ప్రారంభమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పలు సూచనలు చేసింది. సంక్షోభ సమయాల్లో భారత్ నమ్మకమైన, నిర్మాణాత్మక భాగస్వామిగా నిలవాలని కాంగ్రెస్ విదేశీ వ్యవహారాల విభాగం చీఫ్ సల్మాన్ ఖుర్షీద్ అన్నారు. భారత్ గతంలో అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రత్యేకమైన దౌత్య స్థానం కలిగి ఉండేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇప్పుడు ఆ స్థానం, దౌత్యపరమైన ప్రభావాన్ని తిరిగి సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని సూచించింది. గ్లోబల్ సౌత్‌కు భారత్ గొంతుకగా ఉంటుందని చెప్పడం మాత్రమే కాకుండా అందుకు తగ్గట్టుగా చర్యలు కూడా ఉండాలని ఖుర్షీద్ అన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ తెలిపింది. ముఖ్యంగా బ్రిక్స్ సభ్య దేశమైన ఇరాన్‌పై జరిగిన దాడుల విషయంలో భారత్ వైఖరిపై కొన్ని వర్గాల్లో అనుమానాలు ఉన్నాయని పేర్కొంది. ఆ అనుమానాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరింది. పశ్చిమాసియా యుద్ధంలో భారత్ దౌత్యపరమైన పాత్ర పరిమితంగా ఉందని విమర్శించింది. బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం తీసుకురావడంలో కూడా ప్రభుత్వం తగినంత ప్రయత్నం చేయలేదని ఆరోపించింది. అదే సమయంలో దౌత్యపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొన్న బ్రిక్స్ వ్యవస్థాపక సభ్య దేశం దక్షిణాఫ్రికాకు భారత్ నుంచి మరింత మద్దతు ఉండాల్సిందని పేర్కొంది.

**బ్లాక్ రాజకీయాలకు దూరంగా!**

ప్రస్తుత బ్రిక్స్ సదస్సును భారత్ దౌత్య నైపుణ్యాన్ని చూపించేందుకు ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ సూచించింది. సభ్య దేశాల మధ్య ఐక్యత పెంచాలి కానీ బ్రిక్స్‌ను మరో అంతర్జాతీయ బ్లాక్‌గా మార్చే రాజకీయాలకు దూరంగా ఉండాలని పేర్కొంది. ప్రపంచ వ్యవస్థలో విభేదాలు పెరుగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ కోరింది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారం, సరఫరా వ్యవస్థలు, అనుసంధానం వంటి అంశాల్లో భారత్ ముందుండాలని సూచించింది. భారత్ తన ప్రయోజనాలను బలంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు న్యాయమైన ప్రపంచ వ్యవస్థ కోసం పనిచేసే దేశాలకు నమ్మకమైన భాగస్వామిగా ఉండాలని కాంగ్రెస్ తెలిపింది. గ్లోబల్ సౌత్, గ్లోబల్ నార్త్ మధ్య భారత్ ఒక విశ్వసనీయమైన వారధిగా వ్యవహరించాలని పేర్కొంది. బ్రిక్స్ దేశాలు ప్రపంచ వస్తు వాణిజ్యంలో 19.6 శాతం వాటా కలిగి ఉన్నాయని ఖుర్షీద్ తెలిపారు. అయితే బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్య సంబంధాలు సమతూకంగా లేవని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ ఉపయోగించుకోవాలని సూచించారు. భారత వస్తువులు, సేవలకు మరింత మార్కెట్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. ఇతర దేశాల్లో భారత కంపెనీలు ఎదుర్కొంటున్న వాణిజ్య అడ్డంకులను తగ్గించాలని పేర్కొంది. అదే సమయంలో భారత సంస్థలకు పోటీ చేసేందుకు న్యాయమైన, స్పష్టమైన అవకాశాలు కల్పించాలని సూచించింది. బ్రిక్స్ పే వ్యవస్థపై జరుగుతున్న ప్రయత్నాలను కాంగ్రెస్ స్వాగతించింది. సరఫరా వ్యవస్థలు, అనుసంధానంపై కూడా సభ్య దేశాల మధ్య ఒప్పందాలు కుదరాలని కోరింది. 2014లో ఏర్పాటు చేసిన కాంటింజెంట్ రిజర్వ్ అరేంజ్‌మెంట్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలని సూచించింది. ఇందులో భారత్ 18 బిలియన్ డాలర్ల నిధులకు హామీ ఇచ్చిందని ఖుర్షీద్ గుర్తు చేశారు.

**ఐరాసలో శాశ్వత సభ్యత్వం**

భారత్ దీర్ఘకాలంగా కోరుతున్న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి బ్రిక్స్ దేశాల మద్దతు పొందేందుకు ప్రయత్నించాలని కాంగ్రెస్ తెలిపింది. 2021లో భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో తీసుకున్న నిర్ణయాల ముందుకు వెళ్లేలా చూడాలని కోరింది. అంతేకాదు బ్రిక్స్ సదస్సులో ఏం చర్చించారు? ఏ నిర్ణయాలు తీసుకున్నారు? అనే విషయాలను దేశ ప్రజలకు వివరించేందుకు ప్రధాని మోదీ ప్రెస్‌మీట్ నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు భారత్ అంతర్జాతీయ వ్యవహారాల్లో స్వతంత్ర వైఖరితో వ్యవహరించిందని కాంగ్రెస్ పేర్కొంది. పశ్చిమాసియా, దక్షిణాఫ్రికాలో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటం, వలస పాలనకు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న వైఖరిని ఇందుకు ఉదాహరణలుగా చూపింది. భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, ప్రపంచ వేదికపై నైతిక నాయకత్వం, వ్యూహాత్మక స్పష్టతను చూపించాల్సిన సమయం ఇదేనని కాంగ్రెస్ పేర్కొంది. బ్రిక్స్‌ను భద్రత, ఆర్థికాభివృద్ధి, సమానత్వం కోసం మరింత ప్రభావవంతమైన వేదికగా మార్చేందుకు భారత్ కీలక పాత్ర పోషించాలని కోరింది

## ముంబయి ఉగ్రదాడుల సూత్రధారిపై మళ్లీ నాన్ బెయిలబుల్ వారెంట్



ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి, లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌పై మరోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడిగా ఉన్న హాఫీజ్ సయీద్ ప్రస్తుతం పాకిస్థాన్‌లోనే ఉన్నాడని జాతీయ దర్యాప్తు సంస్థ జమ్మూలోని ప్రత్యేక కోర్టుకు తెలిపింది. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న ఉగ్రవాదులకు ఆయుధాలు, డబ్బు, ఆదేశాలు అందిస్తున్నాడని ఆరోపించింది.

హాఫీజ్ సయీద్‌పై రెండు నెలల వ్యవధిలోనే జమ్మూలోని ప్రత్యేక చీ×ూా కోర్టు రెండోసారి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 8న ఆ కేసును విచారించిన ప్రత్యేక న్యాయమూర్తి ప్రేమ్ సాగర్, దర్యాప్తులో హాఫీజ్ సయీద్ ప్రమేయం బయటపడిందని, అతడు ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటూ వారెంట్ జారీ చేశారు.

**కేసు అసలు ఎలా బయటపడిందంటే?**

ఈ ఏడాది ప్రారంభంలో శ్రీనగర్ శివార్లలోని పాండచ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మహమ్మద్ నఖీబ్ భట్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద చైనాలో తయారైన ఓ గ్రెనేడ్‌తో పాటు 15 లైవ్ రౌండ్లు లభించాయి. దీంతో బట్‌పొరాకు చెందిన మహమ్మద్ నఖీబ్ భట్‌పై కేసు నమోదు చేశారు. జకూరా పోలీస్ స్టేషన్‌లో అతడిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ఆయుధాల చట్టం, పేలుడు పదార్థాల చట్టం కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసుపై దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ కశ్మీర్‌లో పనిచేస్తున్న ఓ పెద్ద ఉగ్ర నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో లష్కరే తోయిబాతో పాటు దాని అనుబంధ సంస్థగా పేర్కొంటున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ తో సంబంధాలున్న పలువురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తులు కూడా ఉన్నారు.

**హాఫీజ్ సయీద్ పేరు ఎలా వచ్చింది?**

ఈ దర్యాప్తులోనే హాఫీజ్ సయీద్ పేరు బయటకు వచ్చిందని చీ×ూా కోర్టుకు తెలిపింది. నిషేధిత ఉగ్ర సంస్థ లష్కరే తోయిబాకు హాఫీజ్ సయీద్ అమీర్, చీఫ్, ఫౌండర్?గా వ్యవహరిస్తున్నాడని దర్యాప్తు సంస్థ పేర్కొంది. అరెస్టయిన పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులకు అతడితో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని తెలిపింది. కశ్మీర్ లోయలో పనిచేస్తున్న ఉగ్రవాదులకు హాఫీజ్ సయీద్ పాకిస్థాన్ నుంచి సహాయం అందిస్తున్నాడని చీ×ూా ఆరోపించింది. ఆయుధాలు, నిధులు సమకూర్చడంతో పాటు ఉగ్రవాదులకు అవసరమైన ఆదేశాలను కూడా ఇస్తున్నాడని కోర్టుకు వివరించింది. అతడు పాకిస్థాన్‌లోనే ఉన్నాడని సమాచారం ఉందని, ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు దూరంగా ఉంటూ అరెస్టు నుంచి తప్పించుకుంటున్నాడని చీ×ూా తెలిపింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని సర్గోధాకు చెందిన వ్యక్తిగా హాఫీజ్ సయీద్‌ను చీ×ూా తన దరఖాస్తులో పేర్కొంది.

# భారత్‌కు బ్రిక్స్ పరీక్ష!

భారత్ ఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఆతిథ్యమివ్వడం ఇటీవలి కాలంలో ఇది రెండోసారి. 2023లో జీ-20 సదస్సు తర్వాత అలాంటి బాధ్యతను భారత్ మళ్లీ భుజానికెత్తుకుంది. అనేక దేశాలు పరస్పర విరుద్ధమైన అంతర్జాతీయ వైరుధ్యాల్లో చిక్కుకున్న తరుణంలో, ఒక పెద్ద బహుళపక్ష సదస్సులో ఉమ్మడి ప్రకటనను రూపొందించడం భారత్‌కు తేలికైన పని కాదు. అయితే ఇదొక్కటే భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు కష్టతరమైన తరుణంలో వస్తున్నాయనడానికి కారణం కాదు. గతంలో 2012, 2016లో, తర్వాత 2021లో వర్చువల్‌గా భారత్ ఈ కూటమికి ఆతిథ్యమిచ్చినప్పుడు, ఇది కేవలం ఐదు ప్రధాన శక్తులతో కూడిన చిన్న కూటమిగా ఉండేది. ఏకాభిప్రాయాన్ని సాధించడం అప్పుడు తేలికగా ఉండేది. 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు చేరడంతో, 2025లో ఇండోనేషియా చేరికతో కూటమి విస్తరణ జరిగాక, బ్రిక్స్ గుర్తింపు మారినా, ఒక ఉమ్మడి దృష్టికోణం మాత్రం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలింది. సభ్యదేశాల సంఖ్య పెరిగే కొద్దీ, వారి ప్రాధాన్యతలు, ప్రయోజనాలు కూడా మరింత వైవిధ్యభరితంగా మారడం సహజం. ఇది ఏకాభిప్రాయ సాధనను మరింత సంక్లిష్టం చేస్తోంది. దీనికి తోడు, బ్రిక్స్ సభ్యదేశాలు ప్రమేయమున్న అంతర్జాతీయ సంఘర్షణలు మరింత పెరిగాయి. ఇరాన్ ప్రమేయమున్న యుద్ధం ఈ ప్రభావాన్ని మరింత తీవ్రతరం చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు గురైన ఇరాన్, ప్రతిదాడిలో ఇరాన్ దాడికి గురైన యూఏఈ రెండూ సభ్యదేశాలుగా ఉండటంతో, ఈ సమస్యపై ఒక ఉమ్మడి వైఖరిని అంగీకరించడానికి ఇరు దేశాలూ సుముఖంగా లేవు. ఇజ్రాయెల్ విషయంలో భారత్ వైఖరి కూడా ఈ ఏడాది ఆరంభంలో ఇతర సభ్యదేశాలతో విభేదానికి దారితీసింది. ఎందుకంటే బ్రిక్స్ కూటమి సంప్రదాయకంగా ఇజ్రాయెల్ చర్యలపై చాలా విమర్శనాత్మక వైఖరినే అవలంబిస్తూ వచ్చింది. పశ్చిమాసియా సంక్షోభం ఇలా కూటమిలోని అంతర్గత విభేదాలను మరింత బహిర్గతం చేస్తోంది.

అయితే న్యూఢిల్లీ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు అమెరికా నుంచే వస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై డాలర్ ఆధిపత్యాన్ని కూలదోసేందుకు కుట్ర పన్నుతున్నారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రిక్స్‌పై ఆరోపణలు చేశారు. అంతర్-బ్రిక్స్ చెల్లింపులను, వాణిజ్యాన్ని పెంచుకోవాలని యోచిస్తున్నందుకు అన్ని సభ్యదేశాలపైనా సుంకాలు విధిస్తానని బెదిరిస్తున్నారు. వాణిజ్యం, ఇండో-పసిఫిక్ వ్యూహంపై ట్రంప్ ప్రభుత్వంతో సంబంధాలను పునరుద్ధరించుకోవాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో, బ్రిక్స్‌కు ఆతిథ్యమివ్వడం అమెరికా ఆగ్రహానికి కారణమయ్యే ప్రమాదముంది. ఇదే భారత్‌కు సున్నితమైన దౌత్యపరమైన సవాలును సృష్టిస్తోంది. ఒకవైపు బ్రిక్స్ సభ్యదేశంగా తన బాధ్యతలను నెరవేర్చుకుంటూనే, మరోవైపు అమెరికాతో వాణిజ్య సంబంధాలను దెబ్బతినకుండా చూసుకోవాల్సిన అవసరముంది. ఈ నేపథ్యంలో, ఇన్ని విభిన్న అంశాలను సమన్వయం చేసుకుని ఈ తరుణంలో విజయం సాధించగలిగితే, అది కూటమికి ఒక పెద్ద ముందడుగు కావడంతో పాటు భారత దౌత్యనీతికి గొప్ప విజయంగా నిలుస్తుంది.

25 ఏళ్ల క్రితం మొదటిసారి రూపొందించి, 2009లో తొలి శిఖరాగ్ర సదస్సు జరిపినప్పటి నుంచి, బ్రిక్స్ దేశాలు ప్రపంచస్థాయిలో, ఆర్థికపరంగా గణనీయంగా ఎదిగాయి, ఇది అంతర్-బ్రిక్స్ వాణిజ్యానికీ లబ్ధి చేకూర్చింది. నేడు బ్రిక్స్ ప్రపంచ జనాభాలో సగం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో రెండింట మూడొంతులు, ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటాను కలిగి ఉంది. ప్రపంచంలోని అనేక అగ్రశ్రేణి ఇంధన ఉత్పత్తిదారులు, అతిపెద్ద వినియోగదారులు కూడా ఇందులో సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈ గణాంకాలే బ్రిక్స్ ప్రాధాన్యతను, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దాని పాత్రను స్పష్టం చేస్తున్నాయి. ఈ కూటమి తనను తాను పాశ్చాత్య వ్యతిరేకిగా పిలవడాన్ని ఇష్టపడకపోయినా, జీ-7కు, పాశ్చాత్య నేతృత్వంలోని ఆలోచనా విధానానికి ఇది ఖచ్చితంగా ఒక శక్తివంతమైన ప్రతిస్పందన కాకపోదు. బ్రిక్స్‌లో భాగస్వామిగా ఉండటం ప్రపంచ వేదికపై తన ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లేందుకు భారత్‌కు మరింత బలాన్నిస్తుంది, దాని అధ్యక్ష బాధ్యత ప్రపంచ వేదికపై మరింత ప్రాధాన్యాన్ని కల్పించింది.


షీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, మసూద్ పెజెష్కియాన్‌తో సహా బ్రిక్స్ దేశాల నేతలు, ప్రతినిధులు శనివారం భారత్ మండపంలో ప్రపంచ పాలనా భవిష్యత్తుపై చర్చలు ప్రారంభించారు. అయితే ఈ సదస్సు విజయవంతం కావాలంటే, పరస్పర

## సంపాదకీయం

విరుద్ధమైన ప్రయోజనాలు కలిగిన సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడం అంత సులభమైన పని కాదు. ఇరాన్-ఇజ్రాయెల్ వివాదంపై భిన్నాభిప్రాయాలు, అమెరికా ఒత్తిళ్లు, డాలర్ ఆధిపత్యంపై చైనా వైఖరికి, భారత్ వైఖరికి మధ్య తేడాలు.. ఇవన్నీ ఉమ్మడి ప్రకటనను రూపొందించడంలో సవాళ్లే. ప్రతి సభ్యదేశం సొంత భౌగోళిక రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవాలని చూస్తుండటంతో, అందరికీ ఆమోదయోగ్యమైన ఒక భాషను రూపొందించడం జట్టుకు, ముఖ్యంగా ఆతిథ్య దేశమైన భారత్‌కు కత్తిమీద సాము. ఈ సవాళ్లను అధిగమించి, సభ్యదేశాల మధ్య సమతుల్యతను సాధించగలిగితే, అది భారత దౌత్యనీతి పరిణతికి, బ్రిక్స్ కూటమి భవిష్యత్తుకు మంచి సంకేతం. ప్రపంచం బహుళధ్రువంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో, భారత్ వంటి దేశాలు వివిధ కూటముల మధ్య సమతుల్యతను కాపాడుతూ, తమ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనసాగించడం ఎంతో కీలకం. అమెరికా, రష్యా, చైనావంటి పెద్ద శక్తుల మధ్య సమతుల్యతను సాధిస్తూనే, గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలనూ ముందుకు తీసుకెళ్లే బాధ్యత భారత్‌పై ఉంది. ఇది సులభమైన పని కాకున్నా, భారత్ గతంలో అలీన ఉద్యమం (నామ్) కాలంలో పోషించిన సమతుల్య పాత్రను దృష్టిలో ఉంచుకుంటే, ఈ సవాలును ఎదుర్కొనేందుకు అవసరమైన దౌత్యపరమైన అనుభవం భారత్‌కు ఉందని చెప్పవచ్చు.

బ్రిక్స్ సదస్సు ఫలితాలు, న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో ఏమేర ఏకాభిప్రాయం సాధించారన్నది, రాబోయే రోజుల్లో ఈ కూటమి దిశానిర్దేశానికి, భారత్ పాత్రకు కూడా కీలకంగా మారనుంది. ఒకవైపు అమెరికా ఒత్తిళ్లను తట్టుకుంటూ, మరోవైపు సభ్యదేశాల మధ్య నెలకొన్న విభేదాలను సమన్వయం చేసుకుంటూ, ఒక అర్థవంతమైన ఉమ్మడి ప్రకటనను రూపొందించగలిగితే, అది భారత్ దౌత్యనీతికి గొప్ప ఘనతగా నిలుస్తుంది. దీనికి విరుద్ధంగా, సభ్యదేశాల మధ్య విభేదాలు మరింత బహిర్గతమైతే, అది బ్రిక్స్ కూటమి భవిష్యత్తుపైనే ప్రశ్నలు లేవనెత్తే అవకాశముంది. ఈ నేపథ్యంలో, రాబోయే రెండు రోజుల్లో జరిగే చర్చలు, వాటి ఫలితాలపైనే యావత్ ప్రపంచం దృష్టి సారించి ఉంది.

### పనికొచ్చే పలుకు



## మనకి మనమే విల'నవ్వాలా!?

ఎవరైనా మనల్ని అవమానిస్తే వెంటనే కోపం వస్తుంది. మన విలువ తెలియదంటూ ఎదుటివాళ్లను నిందిస్తాం. కానీ ఒక చిన్న ప్రశ్న వేసుకుందాం. మన విలువను తగ్గించేది ఎప్పుడూ ఎదుటివాళ్లేనా? లేక కొన్నిసార్లు మన గాలి మనమే తీసేసుకుంటున్నామా? బయటివాళ్లు మన ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకముందే.. మనం రోజూ కొన్ని చిన్న చిన్న పనులతో దానికి రంధ్రాలు పెడుతున్నాం. చివరికి బెలూన్‌లో గాలి లేకపోయాక.. 'ఎందుకిలా అయిపోయాం?' అని ఆశ్చర్యపోతున్నాం! ముందుగా మనకు మనమే ఇచ్చుకునే మాటల సంగతి చూద్దాం. 'రేపటి నుంచి వ్యాయామం పక్కా', 'ఈసారి టైమ్‌కు నిద్రపోతా', 'రోజూ పుస్తకం చదువుతా', 'ఈ పని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తా'.. ఇలా మనతో మనమే ఒప్పందాలు చేసుకుంటాం. మరుసటి రోజు మాత్రం ఆ ఒప్పందానికి మనమే నోటీసు ఇచ్చి రద్దు చేసేస్తాం. ఒకరోజు కాదు.. పదేపదే. ఇతరులకు ఇచ్చిన మాట తప్పితే మనమీద నమ్మకం పోతుంది కదా! మరి మనకు మనమే ఇచ్చుకున్న మాటను ప్రతిరోజూ తుంచుకుంటూ ఉంటే.. మనమీద మనకే నమ్మకం ఎలా మిగులుతుంది? ఆత్మగౌరవం కావాలంటే ముందుగా మన మాటకు మనమే విలువ ఇవ్వాలి.

ఇక 'నో' చెప్పలేకపోవడం మరో పెద్ద సమస్య. మనకు ఇష్టం లేకపోయినా 'సరే' అంటాం. సమయం లేకపోయినా 'చూద్దాం' అంటాం. చేయలేని పనికీ 'చేస్తా'మంటాం. ఎదుటివాళ్లు ఏమనుకుంటారోనని మన సౌకర్యాన్ని, మన సమయాన్ని, చివరికి మన ప్రశాంతతను కూడా పక్కన పెట్టేస్తాం. తర్వాత మాత్రం 'నన్నెవరూ పట్టించుకోవడం లేదు' అని బాధపడతాం. అయ్యా.. మనల్ని మనమే పట్టించుకోకపోతే ఇంకెవరు పట్టించుకుంటారు? 'నాకు కుదరదు' అని చెప్పడం స్వార్థం కాదు. మన పరిమితులు మనకు తెలుసని చెప్పడం.

మరో విచిత్రమైన అలవాటు.. పోలికలు. సోషల్ మీడియాలో ఎవరో ఇల్లు కొంటే మనకు ఎందుకు లేదని బాధ. ఎవరో కారు కొంటే మన కారు చిన్నదైపోతుంది. ఎవరో విదేశాలకు వెళ్తే మన జీవితం వృథా అనిపిస్తుంది. వాళ్ల జీవితంలోని ఒక ఫొటో చూసి.. మన జీవితానికే తీర్పు ఇచ్చేస్తాం. ఇతరుల హైలైట్స్‌తో మన బ్యాక్‌స్టేజ్‌ను పోల్చుకుని మనమే ఓడిపోతున్నాం. పోలికల పోటీకి అంతం లేదు. నిన్నటి మనకంటే ఈరోజు మనం మెరుగ్గా ఉన్నామా? అనే ప్రశ్నే అసలు కొలమానం. ఇంకోటి.. కఠినమైన మాట మాట్లాడాల్సిన చోట మౌనం. బాధ కలిగినా చెప్పం. అన్యాయం జరిగినా ఊరుకుంటాం. సమస్యను పరిష్కరించాల్సిన సమయంలో 'ఎందుకు గొడవ?' అంటూ తప్పించుకుంటాం. బయట ప్రశాంతంగా కనిపించినా.. లోపల మాత్రం అసంతృప్తి పేరుకుపోతుంది. శాంతి పేరుతో ప్రతిసారీ మౌనం వహించడం మంచితనం కాదు; కొన్నిసార్లు అది మనల్ని మనమే చిన్నచూపు చూసుకోవడం. స్పష్టంగా మాట్లాడటం నేర్చుకోవాలి.

చివరగా.. ప్రతి పనికీ ఇతరుల అనుమతి కోసం ఎదురుచూడటం. 'వాళ్లు ఏమనుకుంటారు?', 'నన్ను మెచ్చుకుంటారా?', 'ఒప్పుకుంటారా?' అని ఆలోచిస్తూ ఉంటే.. మన జీవితానికి డ్రైవర్ సీటులో మనం ఉండం. స్టీరింగ్ ఎవరి చేతిలో ఉంటే వాళ్లే దారి నిర్ణయిస్తారు. సలహా తీసుకోవడం మంచిదే కానీ.. మన జీవితానికి తుది అనుమతి మన దగ్గరే ఉండాలి. కాబట్టి ఆత్మగౌరవం ఎవరో వచ్చి మనకు ఇచ్చే బహుమతి కాదు. మనమే రోజూ కట్టుకునే వస్త్రం. దాన్ని మనమే చింపేసుకుని, తర్వాత ప్రపంచం మనల్ని ఎందుకు గౌరవించడం లేదని అడగడం విచిత్రమే. మన గాలి మనమే తీసేసుకుంటే.. ఎదుటివాళ్లపై నింద వేసి ప్రయోజనం ఏముంది? మన మాటకు మనమే విలువ ఇస్తే, మన హద్దులను మనమే గౌరవిస్తే, పోలికలను పక్కన పెడితే, అవసరమైనప్పుడు గట్టిగా మాట్లాడితే.. ఆత్మగౌరవం మళ్లీ మనలో గట్టిగా నిలబడుతుంది. అప్పుడే జీవితం కూడా.. మన చేతుల్లోకి వస్తుంది.

# మూగవోతున్న మానవ భాషలు!

ప్రపంచం రోజురోజుకూ ఒకేలా మారిపోతోంది. అందరూ ఒకేలా బట్టలు వేసుకోవడం, ఒకేలా ఆలోచించడం, ఒకే భాషలో మాట్లాడటం పెరిగిపోతోంది. దీన్ని ధృవీకరిస్తూ బార్సిలోనా, న్యూ హేవెన్, లీప్‌జిగ్‌లకు చెందిన శాస్త్రవేత్తలు 'సైన్స్' పత్రికలో ఆసక్తికరమైన అధ్యయనం ప్రచురించారు. మనుషులు ఇప్పుడు జీవిస్తున్న ఈ యుగాన్ని 'హోలోసీన్' అని పిలుస్తారు. మానవ జాతి తనను తాను ప్రత్యేకమైనదిగా భావించుకునేందుకు కొందరు దీన్ని 'ఆంత్రోపోసీన్' అనీ పిలుస్తారు. పురాతన కాలం నుంచి ఇప్పటివరకు భాషల సంఖ్య ఎలా మారిందో వారు జాతి-భాషా గణాంకాలు, జనాభా అంచనాలను ఉపయోగించి పరిశోధించారు. మనుషులు తొలిసారి మాట్లాడటం మొదలుపెట్టినప్పుడు దాదాపు 4,500 నుంచి 6,200 భాషలుండేవని అంచనా. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సుమారు 7,500 భాషలు మాట్లాడుతున్నారు. అంటే వేల సంవత్సరాల తర్వాత కూడా పెద్దగా పెరుగుదల లేదన్నమాట. కానీ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, 3,000 నుంచి 1,000 సంవత్సరాల క్రితం మధ్య కాలంలో వేలాది కొత్త భాషలు పుట్టుకొచ్చాయని అధ్యయనం కనుగొంది. ఆ కాలంలో బహుశా పదివేల సంఖ్యలో భాషలు వర్ధిల్లి ఉంటాయని పరిశోధకుల అంచనా. మనుషులు ఒకచోట స్థిరపడి వ్యవసాయం, పశుపోషణ మొదలుపెట్టిన కాలంలోనే భాషా వృద్ధి జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. యూరోపియన్లు కొత్త ప్రాంతాలను కనుగొని, వాణిజ్యం, యుద్ధాల ద్వారా, అంటువ్యాధులు వ్యాపింపజేయడం ద్వారా స్థానిక భాషలను నాశనం చేశారన్న ప్రచారంలో ఉన్న అభిప్రాయాన్ని ఈ అధ్యయనం సవాలు చేస్తోంది. నిజానికి భాషల నాశనం అంతకుముందే, పురాతన సామ్రాజ్యాలు తమ సంస్కృతిని, వాణిజ్య వ్యవస్థలను, భాషలను ఇతర ప్రాంతాలకు వ్యాపింపజేసినప్పుడే మొదలైందని పరిశోధన చెబుతోంది.


చరిత్రలో చూస్తే, గ్రీకు, లాటిన్ భాషలు యూరప్ మొత్తం వ్యాపించాయి. ఇస్తాంబుల్‌లో వైకింగ్‌లు గోడలపై చెక్కిన రాతలు నేటికీ కనిపిస్తాయి. ఇరాన్ సంస్కృతి ప్రభావం మంగోలియా దండయాత్రల నుంచి ఆధునిక దక్షిణాసియా వరకు విస్తరించింది. మాసిడోనియన్ ప్రభావం పర్షియా నుంచి నేటి మధ్యప్రదేశ్ వరకు వ్యాపించింది. చోళరాజుల కాలంలో సముద్రమార్గం ద్వారా భారతీయ సంస్కృతి వియత్నాం వరకు వెళ్లింది. ఇలా పెద్ద సామ్రాజ్యాలు విస్తరించినప్పుడల్లా చిన్న చిన్న స్థానిక భాషలు కనుమరుగవుతూ వచ్చాయి. మన దేశంలో ఇన్ని భాషలున్నప్పటికీ, ఆంగ్లం ద్వారానే విదేశాల్లో మంచి ఉద్యోగాలు, సమాజంలో గొప్ప హోదా లభిస్తుండటంతో నేటికీ ఆంగ్ల భాషదే పైచేయిగా ఉంది. ఇప్పుడు ప్రపంచీకరణ యుగంలో ఏటా సుమారు నాలుగు భాషలు చొప్పున అంతరించిపోతున్నాయి. తరచుగా, ఆ భాషలు మాట్లాడే చివరి మనుషులు చనిపోతే, ఆ భాష కూడా వారితోపాటే శాశ్వతంగా మాయమైపోతుంది. ఉత్తరాఖండ్‌లోని బంగానీ, అరుణాచల్ ప్రదేశ్‌లోని నా, మ్రా వంటి 40కి పైగా భాషలు, మాండలికాలు మన దేశంలో అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్-నికోబార్ దీవుల్లో అనేక గిరిజన భాషలు ప్రమాదంలో పడ్డాయి. అండమాన్‌లోని సెంటినెలీస్ తెగవారు బయటి ప్రపంచంతో సంబంధమే పెట్టుకోకుండా ఏకాంతంగా జీవిస్తుండటంతో వారి భాష ఎలా




ఉందో కూడా ఎవరికీ తెలియదు. వారిని కలవాలని ప్రయత్నించి, భయపడి పారిపోయిన ఒక విచిత్రమైన యూట్యూబర్ తప్ప గత కొన్నేళ్లలో ఆ దీవిని ఎవరూ సందర్శించలేదు. పాకిస్థాన్‌లోని స్వాత్ లోయలో ఒక భాషను కేవలం ముగ్గురు వృద్ధులే మాట్లాడుతుండటంతో అది అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచింది. ఒక భాషను కొద్దిమంది వృద్ధులు మాత్రమే మాట్లాడుతూ, యువత దాన్ని నేర్చుకోవడం మానేసినప్పుడు అది ప్రమాదకర సంకేతం. మాట్లాడేవారి సంఖ్య ఒక్కరికి పడిపోయి, సంభాషణలు మనసులోని ఆలోచనలుగా మాత్రమే మిగిలిపోయినప్పుడు, భాషావేత్తలు ఆ భాషను భావితరాల కోసం రికార్డు చేయడానికి హడావిడిగా ప్రయత్నిస్తారు. ఎందుకంటే ఒక్కో భాష పోతే, ఆ ప్రజల ప్రత్యేకమైన ఆలోచనా విధానం, సంస్కృతి, వారి డీఎన్ఏలో భాగమైన ప్రత్యేకమైన భావవ్యక్తీకరణ శైలి కూడా కోల్పోతాం.

నేడు ప్రపంచం మొత్తం ఒకేలా మారిపోతోంది. అందరూ ఒకేలాంటి భారీస్థాయి ఉత్పత్తి బట్టలు వేసుకుంటున్నారు. ఒకప్పుడు రకరకాల బియ్యం తినే ఇళ్లు ఇప్పుడు సాధారణ పొడవాటి-గింజ బాస్మతినే తింటున్నాయి. పిల్లలకు స్థానిక దయ్యాల కథల కంటే విదేశీ కార్టూన్ పాత్రల గురించే ఎక్కువ తెలుసు. పదాల భాష కూడా యువతలో అందరికీ ఒకేలా అర్థమయ్యే బొమ్మల భాష (మీమ్‌లు) ద్వారా సమతలం చేయబడుతోంది. ఇవి ఎలాంటి ఆలోచననైనా, భావాన్నైనా నేరుగా, శక్తివంతంగా వ్యక్తీకరించగలవు. దశాబ్దాలుగా, ఒక గురు-శిష్యుల పేరిట పిలువబడే ఒక సిద్ధాంతం ప్రకారం, భాషే ఆలోచనల పరిధిని నిర్ణయిస్తుందని నమ్మేవారు. ఒక విషయాన్ని చెప్పడానికి పదాలు లేకపోతే, దాన్ని ఆలోచించడం కూడా సాధ్యం కాదని ఈ సిద్ధాంతం చెబుతుంది. కానీ వాస్తవానికి, భాషలు ఒకదాని నుంచి మరొకటి పదాలను అరువు తీసుకుంటూ, లేదా కొత్త పదాలను సృష్టిస్తూ ముందుకు సాగుతాయి. బెంగాలీ భాషలో 'ఫైర్ ఇంజిన్' (అగ్నిమాపక యంత్రం) పదానికి నిజానికి 'స్టీమ్ ఇంజిన్' (ఆవిరి యంత్రం) అని అర్థం. ఏది పనిచేస్తే అదే వాడుకలోకి వస్తుంది! ఈ విధంగా, ప్రకృతిలో మాదిరిగానే, కొన్ని భాషలు కొత్తగా పుడుతుంటే, మరికొన్ని శాశ్వతంగా కనుమరుగవుతున్నాయి.

ఇప్పుడు, భాషా పరిణామంలో ఒక కొత్త మార్పు జరుగుతోందని భావిస్తున్నారు. మాట్లాడే భాష, రాసిన భాష ఒకటి కాదు, ఇవి భిన్నమైన శైలులు, భిన్నమైన పదజాలంతో కూడినవి. అచ్చు యంత్రం కనిపెట్టినప్పటి నుంచి ఇది ఇలాగే కొనసాగుతోంది. కానీ ఇప్పుడు, రాసిన పదంకంటే వీడియో, ఆడియోకు ప్రాధాన్యమిచ్చే ఇంటర్నెట్ ఈ క్రమాన్ని తలకిందులు చేస్తుండవచ్చు. బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ తర్వాత జన్మించిన పిల్లలకు రాసిన పదం చదవడంపట్ల సహనం తక్కువగా ఉంది. తాము దృశ్యపరంగా బాగా నేర్చుకుంటామని వారు చెబుతున్నారు. ఇప్పుడు గూగుల్‌లో వెతకడం కూడా చిత్రాల ద్వారానే జరుగుతుండటంతో, భాషలోని లోతైన, పాఠ్య రూపం క్రమంగా కనుమరుగయ్యే అవకాశం ఉందన్న ఆందోళన నెలకొంది. మీమ్‌ల విజయం నిజంగా ప్రపంచాన్ని సమతలం చేస్తుందా? అన్నది ఆలోచించాల్సిన ప్రశ్న. పికాసో గీసిన 'గుర్నికా' చిత్రంలోని గాయపడిన ఎద్దు, లాస్కాక్స్ గుహ గోడపై వేలాది సంవత్సరాల క్రితం గీసిన ఎద్దు చిత్రం.. దీర్ఘకాలం చూస్తే ఊపిరి పీలుస్తున్నట్టు అనిపించే ఆ చిత్రం, ఇవి రెండూ మాటలు లేకుండా చిత్రాల ద్వారానే మాట్లాడతాయి. ప్రాచీన ఈజిప్టు హైరోగ్లిఫిక్స్, బొమ్మల లిపి (పిక్టోగ్రామ్‌లు) పురాతన వర్ణమాలలు నేటి మీమ్‌లను ఎంతగానో పోలి ఉంటాయి. ఇలా ఆలోచిస్తే, బహుశా భాషా చరిత్ర ఒక పూర్తి వృత్తాన్ని తిరిగి, మానవులు తొలిసారి బొమ్మల ద్వారా, సైగల ద్వారా మాట్లాడుకున్న ఆ తొలి రోజులకే మళ్లీ చేరుకుంటోందేమో అనిపిస్తుంది. గుహల్లో గీసిన చిత్రాల నుంచి నేటి మొబైల్ ఫోన్‌లలోని మీమ్‌ల వరకు, మనిషి భావవ్యక్తీకరణ మార్గం ఒక సుదీర్ఘ ప్రయాణం తర్వాత మళ్లీ మొదటికే వచ్చినట్టు కనిపిస్తోంది. భాషల మనుగడ, వాటి భవిష్యత్తు ఎలా ఉండబోతోందో చెప్పడం కష్టమే అయినా, మానవ చరిత్రలో భాష ఎప్పుడూ మారుతూ, కొత్త రూపాలు సంతరించుకుంటూనే ఉంటుందని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. ■




చెట్టుకు పండ్లు కాసినప్పుడు అందరూ దాని ఘనతను మెచ్చుకుంటారు. కానీ ఆ పండ్ల వెనుక మట్టిలో దాగి, ఎండకూ వానకూ తట్టుకుని ఏళ్ల తరబడి నిశ్శబ్దంగా శ్రమించిన వేర్లను ఎవరూ గుర్తించరు. జీవితంలోనూ అంతే.. కనిపించే విజయం ఒక్కరోజులో రాదు. ప్రపంచానికి కనిపించని కష్టకాలంలో మనం చేసే ప్రతి ప్రయత్నం, ప్రతి త్యాగం, ప్రతి ఓటమి.. రేపు అందరూ మెచ్చుకునే విజయానికి పునాదిగా మారతాయి. అందుకే కష్టకాలాన్ని తక్కువగా చూడకండి.. అదే మీ విజయానికి బలమైన వేర్లను పెంచే సమయం.

-మహాదేవ

### వింతల్లో వింతలు

## విమానాన్నే లేపేద్దామనుకున్నాడు!



మద్యం మత్తులో ఉన్న 24 ఏళ్ల యువకుడికి ఉన్నట్టుండి పైలట్ కావాలనిపించింది. ఇంకేముంది.. ఓ చిన్న విమానాన్నే చోరీ చేసి గాల్లోకి ఎగిరాడు. అయితే అతడి గమ్యం ఏదో టూరిస్ట్ స్పాట్ కాదు.. ఏకంగా అణు విద్యుత్ కేంద్రం వైపు! విమానం అటువైపు దూసుకెళ్తుండటంతో అధికారులు వెంటనే రెండు ఫైటర్ జెట్లను రంగంలోకి దించారు. చివరకు యువకుడు మాత్రం సైనికుల చేతికి చిక్కకుండా.. ఓ పొద్దుతిరుగుడు పంట పొలంలో 'ఎమర్జెన్సీ ల్యాండింగ్' చేశాడు. స్వల్ప గాయాలతో బయటపడిన అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తానికి మద్యం మత్తులో మొదలైన 'ఫ్లైట్ జర్నీ'.. జైలుకు చేరే దారిలో ముగిసింది!

# ఎడ్జ్‌బాస్టన్‌లోనూ చిత్తైన పాకిస్థాన్..

## 3-0తో సిరీస్ గెలుపొందిన ఇంగ్లండ్..!





ఎడ్జ్‌బాస్టన్ టెస్టులోనూ ఇంగ్లండ్ జయభేరి మోగించింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్లు దకౌటైనా కెప్టెన్ జో రూట్(62 నాటౌట్), జోర్డాన్ కాక్స్(59 నాటౌట్) కీలక భాగస్వామ్యంతో పాక్ ఆశలపై నీళ్లు చల్లారు. మొహమ్మద్ అబ్బాస్(2-27) నిప్పులు చెరిగినా.. ఈ జోడీ నింపాదిగా ఆడడడంతో ఆతిథ్య జట్టు 8 వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. వరసగా మూడు మ్యాచుల్లో గెలుపొందిన ఇంగ్లండ్ 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. స్వదేశంలో ఇంగ్లండ్ పంజా విసిరింది. మూడు టెస్టుల సిరీస్‌లో సంపూర్ణ ఆధిపత్యంతో పాకిస్థాన్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. ఎడ్జ్‌బాస్టన్‌లో తొలిరోజు నుంచే పట్టుబిగించిన ఇంగ్లండ్.. నాలుగో రోజే మ్యాచ్‌ను ముగించింది. రెండో ఇన్నింగ్స్‌లో పాక్‌ను 449 పరుగులకే కట్టడి చేసి.. అనంతరం 130 పరుగుల ఛేదనకు దిగిన ఆ జట్టు ఇన్నింగ్స్ మొదటి ఓవర్లోనే ఓపెనర్లను కోల్పోయింది.

### నో బాల్ కావడంతో

పాకిస్థాన్ పేసర్ మొహమ్మద్ అబ్బాస్(2-20) ఓవర్లో తొలి బంతికి డకెట్(0) వికెట్ కీపర్ చేతికి చిక్కగా.. ఆఖరి బంతికి ఎమిలియో గే(0)ను ఎల్బీగా వెనుదిరిగాడు. అబ్బాస్ విజృంభనతో సున్నాకే రెండు వికెట్లు పడినా కెప్టెన్ జో రూట్(62 నాటౌట్), జోర్డాన్ కాక్స్(59 నాటౌట్) లు ఒత్తిడికి లోనవ్వలేదు. 23 పరుగుల వద్ద బౌల్డయ్యాడు. కానీ, అది నో బాల్ కావడంతో రూట్ బతికిపోయాడు. పాక్ పేసర్లను ధీటుగా ఎదుర్కొన్న ఈ ద్వయం శతక భాగస్వామ్యం నెలకొల్పగా ఆతిథ్య జట్టు 8 వికెట్ల తేడాతో గెలిచింది. తద్వారా 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది ఇంగ్లండ్. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇప్పటివరకూ ఒక్క మ్యాచూ గెలవని పాక్ ఈసారి కూడా అదే తడబాటుతో మూల్యం చెల్లించుకుంది. ఇక బెన్ స్టోక్స్ వీడ్కోలు తర్వాత మళ్లీ కెప్టెన్సీ చేపట్టిన రూట్ తొలి సిరీస్‌ను ఒడిసిపట్టాడు. డాన్ లారెన్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా, ఓలీ రాబిన్సన్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యారు.

### మహిళల ఆసియాకప్ ఫైనల్లో నేడు శ్రీలంకతో భారత్ ఢీ



దుబాయ్: మహిళల ఆసియాకప్ టి20 టోర్నమెంట్‌లో ఎదురులేకుండా సాగుతున్న భారత జట్టు... నేడు శ్రీలంకతో ఫైనల్‌కు సిద్ధమైంది. ఇప్పటి వరకు తొమ్మిదిసార్లు ఈ టోర్నీ నిర్వహించగా... అందులో ఏడుసార్లు ట్రోఫీ చేజిక్కించుకున్న టీమిండియా... ఎనిమిదో టైటిల్‌పై గురి పెట్టింది. గత ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంక చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకున్న టీమిండియా... ఆ పరాజయానికి బదులు తీర్చుకోవాలని భావిస్తోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి... సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. మరోవైపు శ్రీలంక కూడా గ్రూప్ దశలో అన్నీ మ్యాచ్‌లు నెగ్గి సెమీస్‌లో పాకిస్తాన్‌ను ఓడించి ఫైనల్ చేరింది. ఫామ్‌పరంగా చూసుకుంటే ఈ టోర్నమెంట్‌లో తొలిసారి భారత జట్టుకు కాస్త ప్రతిఘటన ఎదురయ్యే అవకాశాలున్నాయి. స్మృతి మంధాన, షఫాలీ వర్మ రూపంలో భారత జట్టుకు బలమైన ఓపెనింగ్ జోడీ ఉంది. స్మృతి ఇప్పటికే ఈ టోర్నీలో 'శత'క్కొట్టగా... షఫాలీ 168 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. స్పిన్‌కు సహకరిస్తున్న దుబాయ్ పిచ్‌పై ఈ జంట జట్టుకు ఎలాంటి ఆరంభం ఇస్తుందనేదే కీలకం కానుంది. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ చేస్తున్న ప్రతీకా రావల్ భారీ ఇన్నింగ్స్ బాకీ ఉండగా... హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భారతి ఫూల్మాలితో భారత బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. బౌలింగ్‌లో సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ కీలకం కానుంది. ఈ టోర్నీలో 11 వికెట్లు తీసి శ్రీలంక సారథి చమరి ఆటపట్టుతో కలిసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్న దీప్తి ఫైనల్లోనూ రాణించాల్సిన అవసరముంది. ఆంధ్ర అమ్మాయి శ్రీచరణి తన స్పిన్‌తో ప్రత్యర్థిని ముప్పుతిప్పలు పెడుతుండగా... పేసర్లు నందని శర్మ, క్రాంతి గౌడ్ ఫర్వాలేదనిపిస్తున్నారు. అయితే భారత జట్టుకు ఫీల్డింగ్‌లోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు శ్రీలంక జట్టు అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో సారథి చమరి ఆటపట్టుపైనే ఎక్కువ ఆధారపడుతోంది.

## స్పోర్ట్స్

### టి20ల్లో జోరు కొనసాగించేందుకు...

**నేడు అఫ్గానిస్తాన్‌తో భారత్ తొలి మ్యాచ్**

**జోష్‌లో టీమిండియా.. సంచలనంపై అఫ్గాన్ దృష్టి**

**సా.గం.7.30 సోనీ స్పోర్ట్స్, సోనీ లివ్‌లలో ప్రసారం**



న్యూఢిల్లీ: భారత్, అఫ్గానిస్తాన్ మధ్య మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నేడు ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో తొలి పోరుకు రంగం సిద్ధమైంది. బలాబలాలను బట్టి చూస్తే ప్రత్యర్థికంటే భారత్ అన్ని విధాలా పటిష్టంగా ఉంది. కెప్టెన్‌గా రెండు సిరీస్‌లు కోల్పోయిన తర్వాత జింబాబ్వేతో సిరీస్ విజయాన్ని అందుకున్న శ్రేయస్ అదే జోరును కొనసాగించాలని భావిస్తున్నాడు. అన్నింటికి మించి హార్దిక్ పాండ్యా మినహా టీమిండియా రెగ్యులర్ ఆటగాళ్లతో పూర్తి స్థాయి జట్టుగా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా గాయంనుంచి కోలుకొని పునరాగమనం చేస్తున్న బుమ్రాపై అందరి దృష్టి నిలిచింది. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో అప్పుడప్పుడు సంచలనాలతో సత్తా చాటిన అఫ్గాన్ టీమ్ ఇక్కడా తమదైన ముద్ర చూపించాలని పట్టుదలగా ఉంది. పలువురు ఐపీఎల్ ఆటగాళ్లు తమ జట్టులో ఉండటం కూడా అఫ్గాన్‌కు కొంత సానుకూలాంశం. ఈ సిరీస్‌లో ఆడుతున్న భారత జట్టే జపాన్‌లో జరిగే ఆసియా క్రీడలకు కూడా వెళుతుంది. ఈ సిరీస్‌లో ఒకే ఒక ప్రశ్న ప్రస్తుతం టీమిండియా మేనేజ్‌మెంట్ ముందు నిలిచింది. అభిషేక్ శర్మతో పాటు రెండో ఓపెనర్‌గా సంజు సామ్సన్, వైభవ్ సూర్యవంశీలలో ఎవరికి అవకాశం ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఐర్లాండ్‌తో సామ్సన్ 2 మ్యాచ్‌లు, ఇంగ్లండ్‌పై తొలి మ్యాచ్ ఆడిన తర్వాత అతడిని తప్పించి వరుసగా మూడు మ్యాచ్‌లలో వైభవ్‌ను ఆడించారు. ఆపై చివరి మ్యాచ్‌కు మళ్లీ సామ్సన్ జట్టులోకి రాగా... జింబాబ్వేతో సామ్సన్ లేకపోవడంతో వైభవ్ మూడు మ్యాచ్‌లూ ఆడాడు. ఇప్పుడు ఇద్దరు అందుబాటులో ఉన్నారు. దులీప్ ట్రోఫీలో చెలరేగిన ఇషాన్ కిషన్, తిలక్ వర్మ ఫార్మాట్‌కు తగినట్లుగా తమ బ్యాటింగ్ శైలిని మార్చుకొని చెలరేగేందుకు ఉత్సాహంగా ఉన్నారు. బ్యాటింగ్‌పరంగా జింబాబ్వేలో ఆశించిన ప్రభావం చూపలేకపోయిన కెప్టెన్ అయ్యర్ పెద్ద ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. భారత్ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు రెగ్యులర్ పేసర్లతో బరిలోకి దిగనుండగా, పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌కుమార్ రెడ్డి అందుబాటులో ఉన్నాడు.

### రషీద్‌పై ఆశలు...

భారత గడ్డపై ఆడటం అఫ్గానిస్తాన్ ఆటగాళ్లకు కొత్త కాదు. ఇక్కడి పరిస్థితులపై వారికి మంచి అంచనా ఉంది. ముఖ్యంగా రషీద్ ఖాన్ ఐపీఎల్‌లో చూపించిన ప్రభావం అసాధారణం. వన్డేల్లో రషీద్ బౌలింగ్‌లో పదును కనిపించకపోయినా, టి20ల్లో అతను ఎప్పుడైనా ప్రమాదకారి. గుర్బాజ్, నబీ, అజ్మతుల్లా, ముజీబ్, నూర్, నవీన్, ఫారుఖీ వంటి ఐపీఎల్ ఆటగాళ్లతో జట్టు నిండి ఉంది. ఈ నేపథ్యంలో అఫ్గాన్‌పై ఉదాసీనత ప్రదర్శిస్తే టీమిండియాకు ఇబ్బంది ఎదురు కావచ్చు. కొత్త కెప్టెన్ ఇబ్రహీమ్ నాయకత్వంలో టీమ్ ఈ సిరీస్‌కు సిద్ధమైంది.

## వార్‌లో 'దాదా' బాలకృష్ణ.. 3 నెలల ముందే 'కింగ్' గేమ్ స్టార్ట్!






ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో ముగ్గురు అగ్ర కథానాయకుల మధ్య భారీ పోరు షురూ అయింది. ఇది నువ్వా నేనా? అంటూ సాగే ఒక భీకర సమరం. టాలీవుడ్ 'కింగ్' అక్కినేని నాగార్జున నటిస్తున్న మైలురాయి చిత్రం 'కింగ్ 100' బరిలోకి దిగుతుండగా, నటసింహం నందమూరి బాలకృష్ణ తన మాస్ యాక్షన్ పవర్ ప్యాక్డ్ 'దాదా' తో పోటీపడుతున్నారు. వీరికి తోడు బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ తన మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా యాక్షన్ థ్రిల్లర్ -కింగ్-తో బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమయ్యారు. డిసెంబర్ 24నే ఈ ముగ్గురూ తమ సినిమాలను విడుదల చేస్తుండటంతో ఆ తేదీకి దాదాపు మూడు నెలల ముందే తెలుగు రాష్ట్రాల్లో థియేటర్ల ఆధిపత్య పోరు - బిజినెస్ గేమ్ హోరాహోరీగా ప్రారంభమైంది. అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 100వ చిత్రంగా 'ఖఱఅస్త్ర100'ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. "నాతో డబ్బు లేనప్పుడు లూజర్ అన్నారు.. డబ్బు ఉన్నప్పుడు కింగ్ అన్నారు.. కానీ నా గుర్తింపు డబ్బు కంటే శక్తివంతమైనది" అనే కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రం.. ఒక మనిషి అధికారం - స్వయంకృషితో ఎదిగిన ప్రయాణాన్ని అత్యంత గ్రిప్పింగ్‌గా ఆవిష్కరించబోతోంది. నాగార్జున స్వయంగా అన్నపూర్ణ స్టూడియోస్ డిస్ట్రిబ్యూషన్ వింగ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటినుంచే థియేటర్ల యజమానులతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ బాక్సాఫీస్ స్పేస్‌ను సొంతం చేసుకోవడంలో వేగంగా పావులు కదుపుతున్నారు. థియేటర్ల రేసులో మూడు నెలల ముందే కింగ్ హవా చూపిస్తుండటం ఇప్పుడు ఫిలింనగర్ లో చర్చగా మారింది. కంటెంట్ పరంగా ఎమోషన్- క్లాస్- మాస్ ఎలిమెంట్స్ మేళవింపుగా వస్తున్న -కింగ్ 100- పోటీలో నాగార్జునకు మైలేజ్ ఇచ్చేలా కనిపిస్తోంది.

మరోవైపు నందమూరి బాలకృష్ణ -దాదా- రూపంలో భీకరమైన మాస్ పవర్‌తో థియేటర్లపైకి దండయాత్రకు సిద్ధమయ్యారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 1980ల నాటి ముంబై గ్యాంగ్‌స్టర్ కథాంశంతో చారిత్రాత్మక టైమ్‌లైన్ కలయికతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలయ్య -కింగ్ ఆఫ్ కేయాస్-గా కనిపించనున్నారు. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్... మాస్ డైలాగ్‌లు.. ముంబై పోలీసులను సైతం శాసించే పవర్‌ఫుల్ డాన్ పాత్రలో బాలయ్య విశ్వరూపం తెలుగు రాష్ట్రాల్లో ఓపెనింగ్స్ పరంగా భారీ రికార్డులను తిరగరాయడానికి సిద్ధంగా ఉంది. బి, సి సెంటర్లలో బాలకృష్ణకు ఉన్న తిరుగులేని మాస్ ఫాలోయింగ్ ఈ క్రిస్మస్ రేసులో -దాదా-ను అత్యంత బలీయమైన ప్రత్యర్థిగా నిలబెడుతోంది.

ఈ తెలుగు దిగ్గజాల పోరు మధ్యలోకి బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ -కింగ్- సైలెంట్ గా ఎంట్రీ ఇస్తుండటం వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. సుహాస్ వర్మ, సిద్దార్థ్ ఆనంద్ కాంబినేషన్ నుండి వస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో షారూఖ్ సిల్వర్ హెయిర్ లుక్‌తో సరికొత్త అవతారంలో కనిపించనున్నారు. "సౌ దేశోం మే బద్నామ్.. దునియా నే దియా సిర్ఫ్ ఏక్ హి నామ్ - కింగ్" అనే గ్లోబల్ ప్రొఫైల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా తెలుగు హక్కులను దక్కించుకోవడానికి స్థానిక అగ్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు పోటీపడుతున్నారు. నార్త్ బెల్ట్ - గ్లోబల్ మార్కెట్‌లో ఈ చిత్రం భారీ కలెక్షన్లు సాధిస్తుందనే అంచనాలున్నా దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలుగు మార్కెట్‌లో థియేటర్లను దక్కించుకోవడం ఈ బాలీవుడ్ -కింగ్-కి పెద్ద సవాలుగా మారింది. షారూఖ్ ఖాన్‌కు తన పాన్-ఇండియా స్టార్‌డమ్‌ను నిలబెట్టుకోవడానికి - సౌత్ మార్కెట్‌లో తన పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి -కింగ్- విజయం అత్యంత కీలకం. పఠాన్, జవాన్ చిత్రాలతో సౌత్‌లో భారీ వసూళ్లు రాబట్టిన షారూఖ్ ఈసారి నేరుగా నాగార్జున -కింగ్ 100-, బాలకృష్ణ -దాదా- వంటి పక్కా ప్రాంతీయ దిగ్గజాలతో ఒకే రోజు పోటీపడుతుండటంతో బాక్సాఫీస్ యుద్ధం రసవత్తరంగా మారింది. క్రిస్మస్ పండుగ సీజన్ పెద్ద సినిమాలకు అనుకూలమైనదే అయినా థియేటర్ల కేటాయింపులు, స్క్రీన్ల లభ్యత విషయంలో నాగార్జున పక్కా ప్లానింగ్‌తో ఉండటం.. బాలయ్య మాస్ స్టామినా బలంగా నిలవడం వల్ల తెలుగు గడ్డపై ఈ ముగ్గురు -కింగ్-ల మధ్య సమరం సరికొత్త చరిత్ర సృష్టించబోతోంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com